



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప
అన్నమయ్య

సోమవారం | 16 ఫిబ్రవరి 2026

పేజీలు 8




## హత్యరాల క్షేత్రంలో మహాశివరాత్రి శోభ

**-శ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామిని దర్శించుకున్న చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట,మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజంపేట నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన హత్యరాల (అత్తిరాల)లో భక్తిభావం వెల్లివిరిసింది. నేడు మిగతా 2లో



# హర హర మహాదేవ శంభో శంకర



శివనామస్మరణతో మారుమోగిన నిత్య పూజ కోన

అంగరంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణం

సిద్ధవటం మండలంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

2లో

## లంక మల్లేశ్వర స్వామి దర్శించుకునే భక్తులకు ప్రత్యేక వైద్య శిబిరం


**బద్వేల్ మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పండగ సందర్భంగా బద్వేల్ మండలం అట్లూరు మండలం సంయుక్తముగా మెడికల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో లంక మల్లేశ్వర దేవాలయం దగ్గర మరియు రెడ్డి బాయి దగ్గర బేస్ క్యాంప్ దగ్గర భక్తుల అవసరార్థం కొరకు ప్రత్యేక వైద్య శిబిరము ఏర్పాటు చేయడమైనది ఈ శిబిరమునకు బద్వేల్ డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.మల్లేష్ అకస్మిక తనిఖీ చేయడమైనది ఇందులో భాగంగా డాక్టర్ వి.మల్లేష్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారు మాట్లాడుతూ యాత్రలకు ఇబ్బందులు లేకుండా అత్యవసరంగా వైద్యము చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మెడికల్ ఆఫీసుకు మరియు వైద్య సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడమైనది అదే విధంగా ప్రతి సిబ్బంది యాత్రికులను పట్ల మంచిగా పలకరించి వైద్యము అందించవలసిందిగా పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆరోగ్య విద్య ద్వారా యాత్రికులకు ఆరోగ్య సూత్రాలను మరియు వేడి ఆహారము, పరిశుభ్రమైన నీళ్లు తాగలి చిరు దుకాణాల నందు ప్లాస్టిక్ కవర్ కప్పి శుభ్రంగా ఉంచుకోవాలని దేవాలయము పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని యాత్రలకు ఆరోగ్య సూత్రాలు పాటించి మీ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని యాత్రికులకు సూచనలు ఇవ్వడమైనది, సుమత్ 14 సంవత్సరాలు బాలురును ఆరోగ్యం సరిగా లేకపోవడం మిగతా 2లో



## ప్రభుత్వ ఆసుపత్రిలో అపరిశుభ్రత

**-రోగుల ఆరోగ్యంతో ఆడుకుంటున్న అధికారుల నిర్లక్ష్యమా?**

**కడప రిమ్స్ మేజర్ న్యూస్:** కడప ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నెలకొన్న అపరిశుభ్రత రోగులకు శాపంగా మారింది. అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే వారికి వైద్యం అందాల్సిన చోట, కొత్త రోగాల ముప్పు ఎదురవుతుండటంపై రోగులు, రోగుల బంధువులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రికి వస్తే ఉన్న జబ్బు తగ్గడం మాట అటుంచితే, అపరిశుభ్ర వాతావరణం కారణంగా మరిన్ని వ్యాధులు సోకే ప్రమాదం ఉందా? ఆసుపత్రిలో అడుగు పెట్టగానే ముక్కుపుటాలను అదరగొట్టే దుర్గంధం వస్తుంటే, సంబంధిత అధికారులు ఏమి చేస్తున్నారు?డ్రైనేజీల్లో చెత్త చెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నా, శానిటేషన్ సిబ్బంది పర్యవేక్షణ ఎక్కడ ఉంది? సూపర్వైజర్లు, కాంట్రాక్టర్లు తమ బాధ్యతలను విస్మరించారా? లేక అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారా?వార్డుల్లో ఇన్‌పేషెంట్లుగా చేరాలంటే మరుగుదొడ్ల నుంచి వస్తున్న దుర్గంధంతో ఉండలేని పరిస్థితి ఉంటే, రోగుల భద్రతకు ఎవరు హామీ ఇస్తారు? ప్రజాధనంతో నడుస్తున్న మిగతా 2లో



సూర్య www.suryaa.com
YSR KADAPA / ANNAMAYYA
వైఎస్ఆర్ కడప/అన్నమయ్య

# వ్యక్తిగత దూషణలకు భయపడేది లేదు




**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** ముస్లిం సమాజం యొక్క ప్రయోజనాల దృష్ట్యా మసీదు లో సన్మానం చేయడం పట్ల వ్యతిరేకించినందుకు తనపై వ్యక్తిగత దూషణలకు దిగడం పట్ల భయపడేది లేదని ప్రొద్దుటూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం నేను ప్రస్తావించిన విషయం ఒక వ్యక్తి గురించి కాదు, ఒక విధానం గురించి. మసీదుల్లో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడం సమంజసమా అనే ప్రశ్ననే నేను లేవనెత్తాను. ఆ చర్య సరైందా? అన్నదే నా ప్రశ్న. అయితే ఆ విషయానికి సమాధానం చెప్పకుండా, లేవనెత్తిన ప్రశ్నను తప్పుదోవ పట్టించేందుకు వ్యక్తిగత దూషణలు, అసత్య ఆరోపణలు, నా కుటుంబ సభ్యుల గురించి తప్పుడు ప్రచారం చేయడం జరుగుతోందని, ఇది ప్రజాస్వామ్య పద్ధతి కాదని తెలిపారు. వ్యక్తిగత దాడుల ద్వారా అసలు అంశాన్ని మళ్లించడం సరైన రాజకీయ సంస్కృతి కాదని, నేను వ్యక్తిగత విమర్శలకు దిగనని, ప్రజల ప్రయోజనం కోసం, సత్యం కోసం, సరైన విషయంపై చర్చ కొనసాగించడానికి నేను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ప్రార్థనా మందిరాల్లో (గుడులు, మసీదులు, చర్చిలు) రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడం తగదన్నారు. ప్రశ్న ఇప్పటికీ అదే: వ్యక్తిగత దూషణలు వద్దు అంశంపై సమాధానం ఇవ్వండి అని సూచించారు. ప్రార్థనా మందిరాల్లో (గుడులు, మసీదులు, చర్చిలు) రాజకీయాలు చేయడం సమంజసమా అని ప్రశ్నించారు.

# మహాశివరాత్రి సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన రెడ్యం కుటుంబం



**ఖాజీపేట మేజర్ న్యూస్:** మహాశివరాత్రి శుభవేళ ఖాజీపేట అగ్రహారంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి, అన్నపూర్ణాదేవి ఆలయం, అలాగే పుష్పగిరి సమీపంలోని శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం జరిగిన ఈ పూజల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, ఆయన సతీమణి రెడ్యం లక్ష్మీ ప్రసన్న, వారి కుమారుడు రెడ్యం వెంకట సాయి ప్రత్యూష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆహ్వానం మేరకు అభిషేక కార్యక్రమాల్లో రెడ్యం కుటుంబం భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి వారిని ప్రత్యేకంగా ఆశీర్వదించారు

# ఎదురెదురుగా ఢీకొన్న బైకులు

**-ఒకరు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు**




**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలోని ముద్దనూరు రోడ్డు లోని సుంకులమ్మ దేవాలయం సమీపాన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యి మరొకరు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. సుంకులమ్మ గుడి సమీపంలో రెండు బైకులు ఢీ కొన్న సంఘటనలో హేమంత్ కుమార్ (27) అక్కడికక్కడే మృతి చెందాడు. సత్యనారాయణ( 43) తీవ్ర గాయాలైనవి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని కదిరేపల్లె గ్రామానికి చెందిన పుల్లయ్య కుమారుడు హేమంత్ కుమార్ టిప్పర్ క్లీనర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. హేమంత్ కుమార్ వ్యక్తిగత పనిమీద ఎర్రగుంట్లకు వచ్చాడు ఇక్కడ తన పని ముగించుకొని ద్విచక్ర వాహనంలో కదిరేపల్లి గ్రామానికి బయలుదేరాడు. సీకే దిన్నె మండలం ఊదుకూరు గ్రామానికి చెందిన సత్యనారాయణ బేల్దారి పని ముగించుకొని తిరిగి వస్తుండగా సుంకులమ్మ గుడి సమీపం దగ్గరకు రాగానే రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో హేమంత్ కుమార్ అక్కడికక్కడే మృతిచెందగా. సత్యనారాయణ కు తీవ్ర గాయాలు అయినవి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని 108 వాహనంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




# లంక మల్లేశ్వర స్వామి దర్శించుకునే భక్తులకు ప్రత్యేక వైద్య శిబిరం

**(మొదటి పేజీ తరువాయి)**వలన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు 108 ద్వారా రిఫర్ చేయడమైనది. ఈ కార్యక్రమం నందు డాక్టర్ వి.మల్లేష్ ఉప జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ అధికారి బద్వేల్ మరియు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి రాజేష్ కుమార్ డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ హమీదా బేగం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి మురళీకృష్ణ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీస్ బి వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ రజియా



సుల్తాన్ సుబ్రహ్మణ్యం విలేజ్ హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మరియు ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# హత్యరాల క్షేత్రంలో మహాశివరాత్రి శోభ

**(మొదటి పేజీ తరువాయి)**ఉదయం రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆలయాన్ని సందర్శించి,శ్రీకామాక్షి సమేత త్రేతేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.



**ప్రత్యేక పూజలు - దర్శన ఏర్పాట్ల పరిశీలన**

ఆలయానికి చేరుకున్న చమర్తి జగన్ మోహన్ రాజు కి ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి జరిగిన ప్రత్యేక అభిషేకాల్లో, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కల్పించిన దర్శన ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. క్యూ లైన్లు, మంచినీటి సదుపాయం మరియు భద్రతా పరమైన అంశాలపై అధికారులకు, ఆలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పాల్గొన్న ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో చమర్తి జగన్ మోహన్ రాజు తో పాటు రాజంపేట టౌన్ ఇంచార్జ్ దగ్గుబాటి సుబ్రమణ్యం నాయుడు, ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, స్థానిక నాయకులు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ శంభో శంకర

**సిద్ధవటం మేజర్ న్యూస్:**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సిద్ధవటం మండలంలోని శివాలయాలు భక్తుల రాకతో కిటకిటలాడాయి. మండల వ్యాప్తంగా “ఓం నమః శివాయ” అనే పంచాక్షరీ మంత్రం మారుమోగింది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తి, స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. మండలంలోని నిత్యపూజయ్య కోన, శివనామస్మరణతో మారుమోగిన నిత్య పూజ కోన అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం, జ్యోతి క్షేత్రం, నీలకంఠేశ్వర ఆలయం, కపర్దీశ్వర కోన, అమరలింగేశ్వర స్వామి, పలు పెన్నా పరివాహక మరియు గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. భక్తులు పాలు, పెరుగు, తేనె, బిల్వపత్రాలతో పరమశివునికి అత్యంత భక్తిశ్రద్ధలతో అభిషేకాలు చేశారు. ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. శివరాత్రి సందర్భంగా పలు ఆలయ కమిటీలు మరియు దాతల సహకారంతో భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉపవాస దీక్షలో ఉన్న భక్తులకు పండ్లు, పానకాలు పంపిణీ చేయగా అనంతరం వేలాది మందికి తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ చేపట్టారు. సిద్ధవటం పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా భక్తి భావం వెల్లివిరిసింది. ముఖ్యంగా పెన్నానది తీరాన ఉన్న ఆలయాల్లో నిత్యపూజయ్య కోనలో భక్తుల రద్దీ



ఎక్కువగా కనిపించింది. నదిలో పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండి మరీ స్వామివారిని దర్శించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం పలువురు దాతలు, స్వచ్ఛంద సంస్థలు మంచినీరు, ఇతర వసతులు కల్పించాయి. శివరాత్రి పర్వదినాన మండలమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకోవడంతో భక్తులు భక్తి పరవశంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో నిత్య పూజ సామి దేవస్థానం చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్ , ఇన్చార్జి ఈవో, శ్రీధర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అపరిశుభ్రత










**(మొదటి పేజీ తరువాయి)**ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి పరిస్థితులు ఎలా సహించాలి?రోగులకు చికిత్సతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులదే కదా? ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రిలో పరిశుభ్రత మెరుగుపరిచే చర్యలు వెంటనే చేపడతారా? లేక రోగుల ఆరోగ్యంతో ఇలా ఆడుకుంటూనే ఉంటారా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వెల్లువెత్తుతున్నాయి.




## ఈశ్వరి దేవి మఠాధిపతి పుట్టినరోజు వేడుకలు

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్:** ఈశ్వరీ దేవి మఠం పీఠాధిపతి వీర శివకుమార్ స్వామి



పుట్టినరోజు వేడుకల్లో ప్రముఖులు పాల్గొన్నారు. సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన వేడుకల్లో మండల తెలుగుదేశం ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి సహకార సంఘం చైర్మన్ సాంబశివారెడ్డి శీలం నరసింహ గౌడ్ వైకాపా నాయకులు ఉమాపతి భాస్కర్ రెడ్డి తదితరులు కలిసి ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

## బ్రహ్మంగారి కళ్యాణానికి కన్యవల్లయపల్లి గ్రామస్తుల పట్టు వస్త్రాలు





**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్:** రాత్రికి గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం జరగనుండగా కందిమల్లయపల్లి గ్రామస్తులు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం వేళ మేళ తాళాలు కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాలతో కందిమల్లాయపలె ప్రముఖులు ప్రజలు కళ్యాణం కోసం పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు వీటితోనే గోవింద మాంబ సమేత బ్రహ్మంగారి కళ్యాణం జరగనుంది ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు.

## మేళాతాళాల నడుమ గ్రామోత్సవం



**వేంపల్లె మేజర్ న్యూస్:** పాపాగ్నినది ఒడ్డున వెలసిన శ్రీగవిమల్లేశ్వర స్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ఛైర్మన్ రాఘవేంద్ర ప్రసాద్ వెల్లడించారు. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా అభిషేకం, అర్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారిని తోమాలలతో అలంకరించి రథంలో కొలువుతీర్చి వేంపల్లె పట్టణ పురవీధుల్లో తాలమేళాలాల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు.

## హరహర మహాదేవ శంభో శంకర భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు





**పులివెందుల మేజర్ న్యూస్:**మహాశివరాత్రి పండగ సందర్భంగా పులివెందుల మండల పరిధిలోని శివ క్షేత్రాలలో శివనామ స్మరణలతో ఆలయాలు మారుమోగాయి. శివరాత్రి పండగ సందర్భంగా పులివెందుల మండల పరిధిలోని కన్నంపల్లి గ్రామ సమీపంలో ఉన్న నామాల గుండు సిద్ధ లింగేశ్వరునికి ఆదివారం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అలాగే ఎర్రబల్లె పంచాయతీలోని మల్లికార్జునపురం గ్రామ సమీపంలో ఉన్న గుండాలయ్య కోన పంచలింగాల కోనల్లో మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు శ్రీ రామ హాల్ వద్ద ఉన్న నాగుల కట్ట వద్ద ఆదివారం శివలింగానికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాలను పంపిణీ చేశారు కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## అంబరాన్నింటిన శివరాత్రి వేడుకలు

**రాజుపాళెం,మేజర్ న్యూస్:**వెల్లాలలో వెలిసిన పురాతన శ్రీ భీమిలింగేశ్వర స్వామికి ఆదివారం మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఆలయ అర్చకులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు అక్కడే కొలువై ఉన్న పార్వతి దేవి అమ్మవారికి శ్రీవరసిద్ధి వినాయక శ్రీవీరభద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు కుందూ నది ఒడ్డున ఉన్న పురాతన శివాలయంలో భక్తులు



అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలిసి ఉన్న పురాతన శ్రీ సోమేశ్వర స్వామి అర్కటవేముల శివాలయం శ్రీ చక్రం కలిగిన అతి పురాతన సోమాపురం శివాలయం లో విశేష పూజలు జరిగాయి గోపాయపల్లె పర్లపాడు తదితర గ్రామాల్లోని ప్రసిద్ధిగాంచిన శివాలయాల్లో భక్తులు విశేషంగా పాల్గొన్నారు శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి.

## నియోజకవర్గంలో శివన్నామస్మరణతో మారు మ్రోగిన శివాలయాలు

### టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి.

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో మహా శివరాత్రి శుభ సందర్భంగా మొదటిగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని ముక్కా రూపానంద రెడ్డి, ఆయన తనయుడు ముక్కా విశాల్ రెడ్డి ఇరువురు కలిసి దర్శించుకున్నారు. స్థానిక మండలం రాఘవ రాజాపురం గ్రామ ప్రజలు, నాయకులు ఆహ్వానం మేరకు ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వర్గాలు, నాయకులు ముక్కా రూపానంద రెడ్డి కి శాలువా కప్పి సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదే విధంగా శ్రీ పర్వతవర్తిని





శ్రీ రామలింగేశ్వర స్వామి స్వామి అయిన ఓబులువారిపల్లి మండలం బొమ్మవరం గ్రామ ప్రజలు, నాయకులు ఆహ్వానం మేరకు మహాశివరాత్రి పురస్కరించుకొని శ్రీ పర్వతవర్తిని శ్రీ రామలింగేశ్వర స్వామి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే మహా శివరాత్రి శుభ సందర్భంగా శ్రీ బోడ మల్లేశ్వర స్వామి వారు పెనగలూరు మండలం తూర్పు పల్లి గ్రామ ప్రజలు, నాయకులు ఆహ్వానం అనుసరించి మహాశివరాత్రి శుభ సందర్భంగా శ్రీ బోడ మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు.

## కన్నుల పండువగా బ్రహ్మంగారి కళ్యాణం

-వేలాదిగా తరలివచ్చిన భక్తులు -ఆదుకున్న అన్నదాన సత్రాలు





**బ్రహ్మంగారి మఠం మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బ్రహ్మంగారిమఠానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఉదయాన్నే ప్రత్యేక పూజలతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు రాత్రికి గోవిందమాంబ సమేత బ్రహ్మంగారి కళ్యాణోత్సవం వరకు సాగాయి ఉదయం నుంచి సంగీత విభావరితో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూస్తూ చలువ పందిళ్ళ కింద భక్తులు సేద తీరారు వచ్చిన భక్తులు బ్రహ్మ సాగర్ అందాలను తిలకిస్తూ కృష్ణా జలాల్లో స్నానమాచరించారు. మధ్యాహ్నం పలు అన్నదాన సత్రాలతో పాటు నాలుగు రోడ్ల కూడలి నందు పలువురు కూడా అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. భక్తులకు క్యూలైన్లను రోడ్ల వెంట తాగునీటి అందజేశారు. దీక్షాబంధన అలంకారంలో బ్రహ్మంగారు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. గోవిందమాంబ సమేత బ్రహ్మంగారి కళ్యాణం ను దూరం నుంచి తిలకించేందుకు ఎల్ఈడి టీవీలను అమర్చారు. వేలాదిగా భక్తులు మఠం ప్రాంగణంలో స్వామివారి కల్యాణన్ని కూర్చుని ప్రశాంతంగా తిలకిశీచారు. అలాగే ఈశ్వరి దేవి అమ్మవారి ఆలయంలోనూ శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అచలానంద ఆశ్రమం నిర్వాహకులు విరజానంద స్వామి మఠాధిపతులు వెంకటాద్రి స్వాముల వారిని కలుసుకున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మేనేజర్ ఈశ్వరచారి సిబ్బందితోపాటు ఉత్సవాలను పర్యవేక్షించారు. ఏ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పూర్తిస్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేశారు. సోమవారం పొ లతల మరియు శివక్షేత్రాల నుంచి వచ్చే భక్తులతో బ్రహ్మంగారిమఠం కిక్కిరిసిపోనుంది.



## శివరాత్రి సందర్భంగా శివాలయాలకు పోటెత్తిన భక్తులు

గాలివీడు,మేజర్ న్యూస్; మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏ విధంగా గ్రామాలలోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ముఖ్యంగా పకృతి ఒడిలో కొలువైన పాపకి నది ఒడ్డున వెలసిన గండిమడుగులోని ఉమామహేశ్వర ఆలయానికి భక్తులు తాకిడి ఎక్కువగా ఉన్నది. ఈ ఆలయం చారిత్రకంగా ఆధ్యాత్మికంగా ప్రసిద్ధిగాంచడంతో మండలంలోని ప్రజలతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు పాపాగ్ని నదిలో ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన గండిమడుగులో మునిగి ఒడ్డున ఉన్న ఉమామహేశ్వరుని దర్శించుకోవడంతో చేసిన పాపాలు పోయి పుణ్యం ప్రాప్తిస్తుందని వారి ప్రగాఢ నమ్మకం. ఉమామహేశ్వరుని దర్శనానికి వచ్చిన భక్తాదులకు ఆలయ నిర్వహకులు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ప్రసిద్ధిగాంచిన ఎగువగొట్టివీడులోని ఉమామహేశ్వర ఆలయం నూలువీడు పంచాయతీ నాగురుమండ్లపల్లి నక్కలవాండ్లపల్లి లోని ఉమామహేశ్వర ఆలయాలకు భక్తులు వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారిని దర్శించుకున్నారు. ఇతర గ్రామాలలోని ఆలయాలు కూడా భక్తులు తాకిడి ఎక్కువగా కలదు.





# ప్రజాసంక్షేమం,రాష్ట్ర అభివృద్ధికి ఊతమిచ్చే ఏపీ బడ్జెట్



## – మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా హర్షం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఏపీ బడ్జెట్ - 2026 ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధికి ఊతమిచ్చేలా ఉందని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా హర్షం వ్యక్తం చేశారు.శనివారం బెంగళూరు బస్టాండులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి ఆశా కిరణంలా కనిపిస్తోందని ,అందులో రాష్ట్రాభివృద్ధికి అనేక అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు.అన్ని రంగాలకు తగినన్ని నిధులు కేటాయించడం జరిగిందన్నారు. పారిశ్రామిక కారిడార్,పర్యాటక కేంద్రాల అభివృద్ధి,ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు పూర్వోదయ వంటి పథకాలు,కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టిన తెలిపాడు.రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కూడా వేగంగా రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నాడు.కేంద్ర బడ్జెట్లో కొత్తగా ప్రక టించిన రేర్ ఎర్త్‌కారిడార్లు,డేటా సెంటర్లు, ప్రాంతీయ మెడికల్ హబ్,నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, సీప్లేన్‌మాన్యుఫ్యాక్చరింగ్, కంటెయినర్ మాన్యుఫ్యాక్చరింగ్,ప్రతి జిల్లాలో బాలికల హాస్టళ్లు వంటి పథకాల ద్వారా రాష్ట్రానికి గరిష్ఠ ప్రయోజనాలు పొందేందుకు అవకాశముందని వివరించాడు.అంతేకాక ఫిబ్రవరి 16వ తేదిన అమరావతికి బిల్ గేట్స్ వస్తున్నట్లు తెలిపాడు. మైక్రోసాఫ్ట్ సంస్థ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ 16న అమరావతికి రానున్నట్లు తెలిపాడు. అమరావతిలో పార్టీ ఎమ్మెల్యేలతో నిర్వహించిన భేటీలో చంద్రబాబు ఎమ్మెల్యేలకు సూచించినట్లు పేర్కొన్నాడు.బిల్ గేట్సును మూడుసార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనన్నారు.తొలిసారి హైటెక్ సిటీ (హైదరాబాద్) కోసం,రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం,ఇప్పుడు సంజీవని పథకం కోసం చేస్తున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్‌నాదెండ్ల విద్యాసాగర్,టిడిపి పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ,ఏఎంసి వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు,కోళ్లబైలు ఇంచార్జ్ రాటకొండ శ్రీనివాసులునాయుడు,రామిశెట్టికృష్ణ (కమలామద్రి), ఎస్.రెడ్డి షంషీర్,రాగినేని రఘుపతి నాయుడు, ముసలికుంట నాగయ్య,గిరీష్ కుమార్,శ్రీరాములు, డి.రమేష్ రెడ్డి,బాలమాలి శేఖర్,పులి మహాలక్ష్మి, నాగమణి,శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరు సెంటర్‌లో ప్రమాద అంచుల్లో కల్వర్ట్

- పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు
- వాహనదారులు జాగ్రత్త



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరు వైఎస్ఆర్ సర్కిల్ నందు కల్వర్టుకు పెద్ద రంధ్రం పడడంతో వాహనదారులు చాలామంది ఇబ్బందులు పడుతున్నారు.దువ్వూరు సెంటర్లో ప్రొద్దుటూరు వెళ్లేదారిలో కల్వర్టు కుంగిపోయి గోతి ఏర్పడింది. ప్రమాదం జరగకుండా ఉండెందుకు గుంతను మట్టితో పంచాయతీ ఆధికారులు తాత్కాలికంగా పూర్చిన మరల యధావిధిగా గోతి ఏర్పడింది.వీటిని పూర్తిగా తోలగించి నూతన కల్వర్ట్ ఏర్పాటు చేస్తే శాశ్వత పరిష్కారం ఉంటుందని వాహన దారులు కోరుతున్నారు. ఏదైన ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలని వాహన దారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఆర్ అండ్‌బి అధికారులుపట్టించుకోవడంపోలేదనివాహనదారులు వాపోతు న్నారు. మండల కేంద్రమైన దువ్వూరు సెంటర్లోని ఇలా ఉంటే గ్రామీణ ప్రాంతాలలోపరిస్థితులుఎలాఉంటాయోననిప్రజలు చర్చించుకుంటున్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశమైన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఉండవల్లి ఆయన నివాసం నందు కడప జిల్లా ఇంచార్జ్ మంత్రి సవితమ్మ, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి, రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జగన్ మోహన్ రాజుతో కలిసి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సమావేశమయ్యారు. ప్రొద్దుటూరు నియోజక వర్గానికి యునాని మెడికల్ కళాశాల 70 కోట్ల రూపాయలతో మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో జరుగుతున్న తాజా రాజకీయాలను ముఖ్యమంత్రి ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను వరదరాజుల రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రోడ్ల విస్తరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువల ఆధునీకరణ, రైతుల వ్యవసాయ ఉత్పత్తుల కొరకు ప్రతి గ్రామానికి లింక్ రోడ్లు, నిర్మాణంలో ఉన్న నూతన కూరగాయల మార్కెట్ కొరకునిధులమంజూరు, నూతన ఆర్టీసీ బస్టాండుకు కావలసిన నిధులు మంజూరు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం, నిర్మాణంలో ఉన్న యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల అదనపు భవనాలకు నిధుల మంజూరు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనాలకు నిధుల మంజూరు, నియోజక వర్గానికి స్పోర్ట్స్ కాంప్లెక్స్, నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించి, లేవనెత్తిన అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ప్రొద్దుటూరునియోజకవర్గఅభివృద్ధికిప్రభుత్వం పూర్తి సహకారంఅందిస్తుందనిముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డికి హామీ ఇచ్చారు

# శ్రీ కాశీ విశ్వనాధుని దర్శించుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** మహాశివరాత్రిని పురస్కరించుకుని వైసిపి జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి ఆదివారం శివాలపల్లి వద్ద ఉన్న శివాలయంకు వచ్చి శ్రీకాశీ విశ్వనాధ స్వామి,అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలుచేసితీర్థప్రసాదాలుస్వీకరించారు.అనంతరంశివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్నారు.ఆయన వెంట పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

# శ్రీ సిద్దేశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శించుకున్న ఎమ్మెల్సీ దంపతులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం సిద్దవరం గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సిద్దేశ్వర స్వామి సిద్దులు క్షేత్రాన్ని మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి సతీమణి తులసమ్మ లతో కలిసి ఆదివారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు సాదర స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, ఎమ్మెల్సీ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని నియోజకవర్గం ప్రజల శ్రేయస్సు, సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమం అనంతరం వేద పండితులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పుణ్యఫలాలు పొందారు. ఈ కార్యక్రమంలోనియోజకవర్గంబూత్‌కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ జనరల్ సెక్రటరీ సిద్ధమూర్తి రాజారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, ఉప సర్పంచ్ రమణారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల కొనగవేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీటెక్ రవి



**పులివెందుల మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పులివెందుల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొనగవేశ్వర స్వామి ఆలయంలో పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. అనంతరం, పుష్పగిరి పాఠశాల కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహిస్తున్న బండలాగుడు పోటీలను బీటెక్ రవి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి, హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాష,నల్లాగారి భాస్కర్ రెడ్డి, పులివెందుల మండల టీడీపీ ఇంచార్జ్ మార్తల గంగా జగన్ మోహన్ రెడ్డి, లోమడ జయ కుమార్,గంగాధర్ యాదవ్ కడపజిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు రామగంగి రెడ్డి , మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున భక్తులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.



# శివనామస్మరణతో మార్మోగిన గూగూటికోన

- బండెన్నస్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు
- మెరుగైన సౌకర్యాలు కల్పించిన పగడాల లక్ష్మీపతి స్వామి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట మండలం,బీరంగి పంచాయతీలోని గూగుటికోన శివనామస్మరణతో మార్మోగింది. ఇక్కడ వెలసిన బండెన్న స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు.ఆదివారం మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త,ఆలయ పీఠాధిపతి ,ఆలయ పూజారి అయినా శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి మాట్లాడుతూప్రతిఏడాది మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించు కోవడం ఆనవాయితీగా అన్నారు.తంబళ్లపల్లి నియోజకవర్గంతో పాటు కడప, తమిళనాడు, కర్ణాటక నుండి ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారన్నారు. ఈ ఏడాది మరింత బ్రహ్మాండంగా శివరాత్రి వేడుకలను నిర్వహిస్తున్నా మన్నారు.ముఖ్యంగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా 251 దేవతామూర్తుల విగ్రహాల ప్రత్యేక పూజ కార్యక్రమం ఘనంగా జరిగింద న్నారు.రాత్రికి సాసవలచెన్నమ్మ కథ మరియు భరతనాట్యం, చెక్కభజన ప్రదర్శన నిర్వహిస్తున్నా మని.అదేవిధంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.శివరాత్రి ఉత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో తరలి రావడం ఆనందంగా ఉందన్నారు.భక్తులు రక్షణలో భాగంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా సిఐ గోపాల్ రెడ్డి పోలీస్ బందోబస్తు కూడా నిర్వహించారని పోలీస్ శాఖవారికిధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమాలు తిలకించి,స్వామివారి కృపకు పాత్రులయ్యారు. పగడాల లక్ష్మీపతి స్వామివారి పగడాల కుటుంబ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



# శివనామ స్మరణతో మారుమ్రోగిన గుండాల కోన

■ కర్కాటేశ్వర స్వామి భక్తులకు నిజరూప దర్శనం ■ తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాలతో భద్రతా ఏర్పాట్లలో సీఐ శ్రీనివాసులు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా గుండాలకోన సైవ క్షేత్రం శివనామ స్మరణతో మారుమ్రోగింది. కొండ కోనల నడుమ జలపాతాల కింద కర్కాటేశ్వర రూపంలో దర్శనమిచ్చే ఆ క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. స్వామివారి ముక్కులు తీర్చుకునేందుకు తలనీలాలు సమర్పణ. అభిషేకాలు వైభవంగా జరిగాయి. ఇక ఏర్పాట్ల విషయానికి వస్తే కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అక్కడ విధులు నిర్వహించారు. పోలీస్ సిబ్బంది వాకీటాకీతో చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్, పెనగలూరు ఎస్సై రఘురాం, వారి సిబ్బందితో గట్టి ఏర్పాటు చేశారు. ట్రాఫిక్కు అంతరాయం జరగకుండా వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు జరగకుండా గట్టి జాగ్రత్తలు తీసుకున్నారు. సీఐ శ్రీనివాసులు, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ శాఖల అధికారులతో





మమేకమై విధులు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున నుండి భక్తులు గుండాలకోనకు బయలుదేరారు. దారి పొడవునా అన్నదానాలు త్రాగునీరు, భక్తులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎక్కడికక్కడ అధికారులతో సమన్వయంతో పనిచేశారు. క్యూలైన్ల వద్ద పోలీస్ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపారు. వేలాదిమంది భక్తులు కర్కాటేశ్వరుని దర్శించుకున్నారు.

# ప్రతి ఒక్కరిలోనూ పరమాత్ముడిని చూడండి

■ సీఐ విశ్వనాథ్ రెడ్డి ■ ఘనంగా త్రిమూర్తి శివ జయంతి మహోత్సవాలు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** సమాజం లో ప్రతి ఒక్కరిలోనూ పరమాత్మను చూడగలిగితే అటువంటి వ్యక్తులు ధన్యజీవులని సీఐ విశ్వనాథ్ రెడ్డి అన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో 90వ త్రిమూర్తి శివ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ విశ్వనాథరెడ్డి ఆయన సతీమణి సువర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేహంలోనూ ఆ పరమాత్ముడు కొలువై ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ అందుకు తగ్గట్లుగానే మంచి పనులతో ముందుకు సాగాలన్నారు. ఇతరులకు ఎంతో కొంత సహాయం చేయగలిగితే అటువంటి వారికి ఆ పరమ శివుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ పరమత సహనం కలిగి ఉండి మానవతా దృక్పథంతో దయ ప్రేమ కరుణ కలిగి ఉండాలన్నారు. ఈశ్వరయ్య బ్రహ్మకుమారి సంస్థలు శాంతి సమానత్వాన్ని బోధించే సంస్థలని కొనియాడారు. ప్రస్తుతం మార్పును కోరుకుని శాంతి మార్గంలో నడవాలనుకున్న వారు చాలామంది ఈ సంస్థలలో సభ్యులలో సభ్యులు అవుతున్నారని తెలిపారు. మంచి అలవాట్ల వలన సమాజంలో నేరాలు , శత్రుత్వం సమ సమాజ స్థాపనజరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువాక గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్ తుపాకుల ఓబులరెడ్డి, ట్రెజరర్ సూర్యనారాయణ రెడ్డి, బ్రహ్మకుమారి ఈశ్వరయ్య విశ్వవిద్యాలయం సభ్యులు ఐసిఎల్ అధికారి సుధాకర్ రెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ ఈశ్వరి, ఓంశాంతి ఇన్చార్జి తులసి, శ్రీదేవి లతోపాటు భక్తులు పాల్గొన్నారు.

# అజ్ఞాన, అంధకారం తొలగిపోయే దివ్య రాత్రి.. శివ రాత్రి

రాజయోగిని బీకే గీత దీదీ



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** 90వ శివ జయంతిని ఆంధ్ర, కర్ణాటక సబ్ జోన్ అదనపు ఇంచార్జ్ రాజయోగిని బీకే గీత దీది ఆధ్వర్యంలో కడప ఓం శాంతినగర్ లో గల సేవా కేంద్రం నందు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మికంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంనకు వివేకానంద ఇంటర్, డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ మనోహర్ రెడ్డి, కమాండర్ ప్రహారాజ్,ఎన్టీపీసీ ఏడిఈ ఓబులేసు అతిథులుగా హాజరైనారు.ఆదివారం ఉదయం 8.30 గంటలకు రాజయోగిని బి.కె. గీత దీది శివబాబా పతాకంను ఆవిష్కరించి, విశ్వశాంతి కోసం దృఢ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ “మహాశివరాత్రి కేవలం పండుగగా కాకుండా నిరాకరుడైన శివపరమాత్మ భూమిపై అవతరించిన అద్భుతమైన సమయంగా జరుపుకుంటారు. ఇది సాధారణ రాత్రి కాదని, అజ్ఞాన అంధకారం తొలగిపోయే దివ్య రాత్రి అని తెలియజేశారు.“తదనంతరం, ఈ కార్యక్రమంలో శక్తివంతమైన రాజయోగ ధ్యానం, బాబాకు ప్రసాదం సమర్పించుట, కేక్ కత్తిరించుట జరిగినది. రాజయోగం, శివ జయంతి ఆధ్యాత్మిక ప్రాముఖ్యతపై అవగాహన కలిగించారు. మనస్సును పవిత్రంగా చేసుకోవడం అంతర్గత శాంతిని పెంపొందించడంపై దృష్టి పెట్టుట గురించి తెలియజేశారు. అతిథిగా విచ్చేసిన మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాజయోగ మెడిటేషన్ ద్వారా శాంతి అనుభవము చేసినట్లు తెలియజేశారు. కమాండర్ ప్రహరాజ్ ఆధ్యాత్మిక జీవనశైలిని మరింత తెలుసుకోవాలని ఆసక్తి చూపడం జరిగినది. ఓబులేసు తన ఒత్తిడి జీవితం నుండి మనస్సును ప్రశాంతత కొరకు ఈ మెడిటేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు.చివరిగా చిన్నారి కీర్తన తన నృత్యం తో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో బి.కె ఈశ్వరి, బి.కె.ప్రదీప, బి. కె. శిరీష, 80మందిబ్రహ్మకుమారీపరివారం పాల్గొన్నారు



# కోన గవేశ్వరునికి ప్రత్యేక పూజలు

బండలాగుడు పోటీలు విజేతలకు బహుమతులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పండగ సందర్భంగా పులివెందుల మండల పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ గ్రామ సమీపంలో ఉన్న కోన గవేశ్వర స్వామి ఆలయంలో ఆలయ నిర్వాకులు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం శివరాత్రి పండగను పురస్కరించుకొని బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ బండలాగుడు పోటీలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 12 జతలు ఎడ్లు పోటీల్లో పాల్గొన్నాయి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అలాగే శివరాత్రి పండగ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీచేశారు.అలాగే కదిరి రోడ్డు లోని నామాలు గుండు వద్ద సిద్ధ లింగేశ్వర స్వామికి శివరాత్రి పండగను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఆలయ నిర్వా హకులు అర్చకులు కూడా భక్తుల పేరిట ప్రత్యేక పూజలు అభిషేకాలునిర్వహించిస్వామివారితీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. అలాగే నల్లపురెడ్డి పల్లె లోనిఉమామహేశ్వరస్వామిఆలయంలోనూ కొత్త పల్లెగుండాలయ్యకోనలోనుభక్తులు శివాలయాలలో ప్రత్యేకపూజలు అభిషేకాలునిర్వహించారుఆల యాలవద్దభక్తులకు అన్నప్రసాదాలను ఏర్పాటు చేశారు



# కమనీయం కాశీ విశ్వనాధుని కళ్యాణం



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** దక్షిణ రెండవ కాశీగా పేరొందిన పుష్పగిరి క్షేత్రానికి సమీపాన చెన్నూరు మండలంలోని శివాలపల్లె గ్రామ పరిధిలోని పెన్నా నది తీరాన వెలసిన పురాతనమైన శివాలయం జయమేజైని కాలంలో నిర్మించిన శ్రీ కాశీ విశ్వనాథ సమేత విశాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మహా శివరాత్రి పండుగ పర్వదిన సందర్భంగా శ్రీ కాశీ విశ్వనాధుని సమేత శ్రీ కాశీ విశాలాక్షి అమ్మవార్ల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు.ఆదివారం వేద పండితులచే ముత్యాల తలంబ్రాలతో మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.కళ్యాణంలో పాల్గొన్న దంపతులచే అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా నిర్వహించారు.కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రాత్రి లింగోద్భవ పూజలను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ లక్ష్మికర్ రెడ్డి తెలిపారు.



# టిడిపి హయాంలోనే సీమకు మేలు

టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ పాలనలోనే రాయలసీమకు మేలు జరిగిందని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ విధ్వంసం నుండి ఆంధ్రప్రదేశ్ వికాసం వైపు పరుగులు తీస్తుందని చెప్పారు. ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏపీ చరిత్రలోనే మైలురాయి అన్నారు. వ్యవసాయానికి, అనుబంధ రంగాలకు పెద్దపీట వేస్తూ, రాయలసీమలో ఉద్యానవన పంటలకు, రైతులకు మేలు చేసే విధంగా రూ, 35 వేల కోట్లు, ఉక్కు పరిశ్రమ మౌలిక వసతులకు రూ, 25 కోట్లు కేటాయించడం జరిగింది అన్నారు. సీమపై సీఎం చంద్రబాబుకు, మంత్రులకుచిత్తశుద్ధిఉందన్నారు.సంపదసృష్టిస్తూ ఏపీ అభివృద్ధిలో ముందుకు పోతుందని, సీమ అభివృద్ధికి 30 వేల కోట్లు కేటాయించడం, రాష్ట్ర ప్రభుత్వానికి చీమ అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధిని తెలియపరుస్తుందని అన్నారు.

# పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు, విద్యార్థుల వేసవి దాహార్తిని తీర్చేందుకు మంచి ఉద్దేశంతో పోరుమామిళ్ల మండలం కమ్మవారిపల్లె గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ జి. వెంకటరమణయ్య సహకారంతో ఉపాధ్యాయుడుజి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో వరుసగా 7 సంవత్సరం కూలింగ్ యంత్రంతో కూడిన ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఆదివారం ప్రముఖ వైద్యులు బాలకృష్ణారెడ్డి మరియు ప్రముఖ దంత వైద్యులు సునీల్ కుమార్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవికాలంలో ప్రయా ణికులకు, విద్యార్థులకు ఈ చలివేంద్రం ఎంతో మేలు చేకూరుస్తుందని నిర్వాహకులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమ్మవారిపల్లె గ్రామ పెద్దలు చెరుకూరి చెన్నారాయుడు,రిటైర్డ్ ఎం ఈ ఓ రత్నస్వామి, రిటైర్డ్ ఎస్సై సివి రమణ, వెంగమాంబ స్కూల్ కరస్పాండెంట్ పుల్లపనాయుడు, ఎస్ టి యు జిల్లా ఆర్థిక కార్యదర్శి యు సుబ్రహ్మణ్యం, అనేక యూనియన్లకు చెందిన ఉపాధ్యాయులు సిపిఐ నాయకులు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జవాన్ల త్యాగం భారత చరిత్రలో చెరగని ముద్ర

– లక్కిరెడ్డిపల్లి ఎస్సై గోల్కొండ శోభ




**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్** : 2019లో జరిగిన పుల్వామా దాడిలో అమరులైన సీఆర్పీఎఫ్ జవాన్లకు లక్కిరెడ్డిపల్లి ఎస్సై గోల్కొండ శోభ, గ్లోబల్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ దాక్షాయని ఆధ్వర్యంలో విద్యార్థులుతో కలసి ఘన నివాళులు అర్పించారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శోభ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల ధైర్యం, దేశభక్తి ప్రతి భారతీయుడికి ఇప్పటికీ స్ఫూర్తినిస్తోందని అన్నారు.2019లో ఈ రోజున పుల్వామాలో ప్రాణాలు అర్పించిన వీర సైనికులను స్మరించుకుంటువారి సేవ,సంకల్పం,దేశభక్తిఎప్పటికీమనందరి జ్ఞాపకాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయి అని తెలిపారు.ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన సైనికుల త్యాగాలనుగుర్తుచేసుకుంటూ ఏటా బ్లాక్‌డేగా భారతీయులు జరుపుకొంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీ రామాలమ్మ కాలువ వద్ద శివనామస్మరణతో మారు మ్రోగించిన భక్తాదులు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొనిఆదివారం ఉదయం అనంతరాజుంపేట గ్రామం, తూరుపుపల్లి, వెంగమ్మరాజుపోడు శ్రీ రామాలమ్మ కాలువ నందు ఉన్న శివాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి ,మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పండుగను పురస్కరించుకొని ప్రజలందరికీ శుభాకాంక్షలుతెలిపారు. కార్యక్రమంలో ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్‌రెడ్డి,చిట్వేల్‌మండలకన్వీనర్‌చెవ్వుశ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు ముప్పాళ్ళ హేమన వర్మ, పంజం వేణుగోపాల్ రెడ్డి, మాదినేని వెంకట్ రెడ్డి, జడ్పిటిసి రత్నమ్మ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ బండారు మల్లికార్జున, ఉపసర్పంచ్ సిద్దురాయల్‌తో పాటు పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## బీజేపీ మహిళా మోర్చా కడప జిల్లా అధ్యక్షురాలిగా ఎన్. లక్ష్మీదేవి నియామకం



**ఖాజీపేట మేజర్‌న్యూస్** : కడప జిల్లా రాజకీయాల్లో మహిళా నాయకత్వానికి ప్రాధాన్యత కల్పిస్తూ భారతీయ జనతా పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. బీజేపీ మహిళా మోర్చా కడప జిల్లా అధ్యక్షురాలిగా ఎన్. లక్ష్మీదేవిని నియమించారు.ఈ సందర్భంగా తనకు బాధ్యతలు అప్పజెప్పిన బీజేపీ కడప జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి,బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు పివిఎన్ మాధవ్,ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి,ఎంపీ సీఎం రమేష్,శశి భూషణ్ రెడ్డిఅందరికీ ఎన్.లక్ష్మీదేవి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన నాయకత్వ విశ్వాసాన్ని వమ్ము చేయకుండా పూర్తి బాధ్యతతో పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు.బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ కడప జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.మహిళల్లో రాజకీయ చైతన్యం పెంపొందించడం, మహిళా సమస్యలపై పోరాటం చేయడం, మహిళల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. మహిళా శక్తిని సంఘటితం చేసి, కడప జిల్లాలో బీజేపీ బలమైన రాజకీయ శక్తిగా ఎదిగేలా తన వంతు పాత్ర పోషిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# సర్వపాపహరణం... శివయ్య దర్శనం

▪ శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు ▪ భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు ▪ ఆలయాల వద్ద అన్నదానం ▪ పలు సాంస్కృతిక కార్యక్రమాలు

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్** :: పరమశివునికి ప్రీతిపాత్రమైన రోజు, సాక్షాత్తు శివుడు లింగాకారంలోఅవతరించినరోజుగాచెప్పబడుతున్న శివ రాత్రి ఉత్సవాన్ని భక్తులు శివనామస్మరణలతో గడిపి భక్తి పారవశం చెందారు. ఆదివారం మహా శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరిం చుకొని శివాలయాల్లో అభిషేకాలు అర్చనలతో శివుడికి ప్రత్యేక పూజలు అలంకరణలు చేశారు. మండల వ్యాప్తంగా శివాలయాల్లో శివరాత్రి శోభను సంతరించుకున్నాయి. శివనా మస్మనాలతో మార్మోగిన ఆలయాలుఓంకారప్రణవనాదంతో ప్రతిధ్వనించాయి. ఓం నమశ్శివాయ అనే భక్తితో స్మరిస్తే జీవికి ముక్తి మార్గాన్ని ప్రసాదించే భక్త సులభుడు బోలా శంకరుని దర్శనమే మహా భాగ్యంగా భక్తులు తెల్లవారుజామునే ఆలయాలకు వెళ్లి స్వామివారిని



దర్శించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అభిషేక ప్రియుడైన ముక్కంటికి బిల్వార్చనలు చేశారు. పట్టణ పరిధిలోని కడప రోడ్డులో వెలసిన శ్రీ ఉమామహేశ్వర ఆలయం, పెదనపాడు గ్రామంలో లోని అగస్తేశ్వర ఆలయం, టి సుంకేసుల గ్రామం లోని శివాలయంలో అధిక సంఖ్యలోభక్తులుపాల్గొనిస్వామివారిని దర్శించుకున్నారు. వేదమం త్రాలు, మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా శివపార్వతుల కళ్యాణం రాత్రి లింగోద్భవ పూజలు కన్నుల పండువగా జరిగాయి. వచ్చినభక్తులకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. వచ్చిన భక్తులకుఎలాంటిఅసౌకర్యాల కలగకుండా ఆలయ నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## తంబళ్లపల్లి మల్లన్నను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే జి.శంకర్

– ఘనస్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి మల్లయ్యకొండపై వెలసిన శ్రీ మల్లికార్జున స్వామిని మాజీ శాసనసభ్యులు జి.శంకర్ యాదవ్ దర్శించుకున్నారు.ముందుగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు.బెంగళూరు నుండి మదనపల్లికి అక్కడి నుండి కురబలకోట మీదుగా తంబళ్లపల్లె చేరుకున్న ఆయనకు అడుగడుగునా పార్టీశ్రేణులు బ్రహ్మరథం పట్టాయి.ప్రతిచోట ఆయనను సన్మానించి,పూలవర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి,తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా జి.శంకర్ యాదవ్ మాట్లాడుతూ మల్లయ్యకొండలోని మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆలయాల నిర్మాణం,అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తోందని తెలిపారు.తంబళ్లపల్లి మల్లయ్యకొండ రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి గాంచిందన్నారు.పరమశివుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పాలనలో ఆంధ్ర ప్రదేశ్, అదేవిధంగా తంబళ్లపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పెద్దమండ్యం మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ,తెలుగు యువత రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు టి.సుదర్శన్ రెడ్డి,ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుక్కే మనోహర్ నాయక్, రాజంపేట ఎస్టీ సెల్ అధ్యక్షులు నటరాజ్ నాయక్, బిక్కా మధుకర్ యాదవ్,మహదేవ పెద్దఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరహర మహాదేవ శంభో శంకర

– జాగారం నిర్వహించిన భక్తులు



**దువ్వూరు, మేజర్ న్యూస్** : మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఈశ్వరునికిఅత్యుత ప్రీతికరమైన రోజు శివయ్య ను పూజించడానికి ఉపవాసం దాన ధర్మాలు చేయడానికి శివాలయాలను దర్శించడానికిచాలా పవిత్రమైన రోజుభక్తులు భావిస్తారు. ఆదివారం శివరాత్రి పండుగ సందర్భంగా మండల పరిధిలోని పాత దువ్వూరులో భీమలింగేశ్వర స్వామి ఆలయం నందు, నీలాపురం గ్రామ సమీపంలో వున్నా కొండ్రాయఈశ్వర స్వామి ఆలయం నందు, పుల్లారెడ్డి పేట, చింతకుంట, గుడిపాడు, పెద్దజొన్నవరం, పెద్దసింగనపల్లె, గొల్లపల్లె, కానగూడూరు, ఇడమడక గోపులాపురం గుండాల ఈశ్వర స్వామి, నల్లమల్ల అడవులలో వెలిసిన మల్లెగుండేశ్వర స్వామి, భైరవకొండయ్య స్వామి శివ ఆలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలునిర్వహించారు.అన్నిశివాలయాలలో దాతల సహకారంతోఅన్నదానకార్యక్రమం నిర్వహించారు. మహాశివరాత్రి రోజున చేసే ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయడంవల్ల ఏడు జన్మల పాపాలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు, శివరాత్రి రోజున భక్తులు రాత్రి జాగారం చేసి ఉపవాసం ఉండి శివయ్యకు ప్రత్యేక పూజల చేస్తే పాపాలు తొలగిపోతాయి. మోక్షం లభిస్తుందని పురాణం చెబుతుందని, శివాలయాలను దర్శించడం శివయ్యకు అభిషేకం చేయడం దానధర్మాలు చేయడం దీపారాధన చేయడం వంటివి భక్తులు చేస్తారని అయితే అది శుభ ఫలితాలకు సాంకేతిక మని పండితులు చెబుతారు.శివయ్యను భక్తితో ఆరాధిస్తే పుణ్యం వస్తుందని భక్తులు భావిస్తారు. రాత్రికి వివిధ గ్రామాలలో హరి భజన కోలాటం నిర్వహించి భక్తులు జాగారం నిర్వహించారు.

## మహాశివరాత్రి పురస్కరించుకొని భక్తులకు వాసవి క్లబ్ వారు ప్రసాదం పంపిణీ




**బద్వేల్ మేజర్‌న్యూస్** : మహాశివరాత్రి పురస్కరించుకొని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు బద్వేల్ పట్టణములోని కాజా వారి శివాలయంలో దర్శించుకున్నభక్తులకు ఆదివారం బద్వేల్ వాసవి క్లబ్ మరియు వనితా క్లబ్ బద్వేల్ వారి ఆధ్వర్యంలో బద్వేల్ వా సవి క్లబ్ అధ్యక్షులు భూపాలం రాఘవేంద్రకార్యదర్శి చిందుకూరి వెంకటరమణకోశాధికారి బైసాని సుమంత్వ నితా క్లబ్ బద్వేల్ అధ్యక్షురాలు చాటకొండు కోటేశ్వరమ్మసెక్రటరీ చిప్పగిరి వెంకట రమణమ్మ కోశాధికారి బచ్చు పార్వతమ్మ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భముగా పోరుమామిళ్ల రోడ్డులో ఉన్న నాగులకట్ట చెరువు దగ్గర ఉన్న శివాలయం నందు ఉదయం స్వామి వారి యొక్క పూజా కార్యక్రమం అనంతరం మన వాసవి క్లబ్ మరియు వనితా క్లబ్ వారి టీం తరఫున దాతల సహాయసహకారాలతో స్వామి వారి ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు వినియోగించుకోవడం పూర్వజన్మ సుకృతమని వాసవి నిర్వాహకులు తెలిపారు.ఈ మహా ప్రసాదం వితరణ కార్యక్రమంలో ఐఇసి ఆఫీసర్ కొండపల్లి వెంకట సుభాష్ కుమార్ డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ కుప్పం వెంకట సుబ్బారావు మెదహాళ్ భార్గవ్ చింతకుంట్ల ధనలక్ష్మి వాసవి క్లబ్ మరియు వనితా క్లబ్ పిఎస్టీలు క్లబ్ మెంబర్లు దుద్యాల సత్యం వినోద్ కుమార్ గ్రంధి నాగార్జున పాల్గొన్నవారు.



# హర హర మహాదేవ శంభో శంకర





– శివనామ స్మరణాలతో మారు మోగిన శైవ క్షేత్రాలు

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణలతో మండలంలోని శైవ క్షేత్రాలు మారుమోగాయి. ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. సంబేపల్లిలోని పశుపతినాథ్ ఆలయంలో ఉదయం శివపార్వతులకు అభిషేకాలు యాగాలు పూజలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు సాయంత్రం శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. పరమశివుడికి మొక్క కోరిన కోరికలు తీరిన భక్తులు చాందిని బండ్ల కట్టి తమ మొక్కులను చెల్లించుకున్నారు. మోటకట్లలోని శివ సాయి ఆలయంలో ఉదయం నుండి భక్తులు పోటెత్తారు శివనామ స్వరణాలతో ఆలయం మారు మోగింది ఆలయం జాతీయ రహదారిపై ఉండడంతో భక్తుల తాకిడి ఎక్కువైంది ఉదయం నుండి శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అభిషేకాలు యాగాలు నిర్వహించారు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం శివపార్వతుల కళ్యాణాన్ని వేద పండితులతో బ్యాండ్ మేళాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు రాత్రి చెక్కభజనలు కోలాటాలు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళ్ళు మిరిమిట్లు కొలిపే విద్యుత్ కాంతులతో చాందిని బండ్ల ఊరేగింపు డీజే దాన్సులు ఏర్పాటు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# హత్య కేసులో నిందితుడు అరెస్ట్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 13వ తేదీ రాత్రి జరిగిన హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేశామని వన్ టౌన్ సిఐ కొండారెడ్డి తెలిపారు. ఆదివారం ఈ విషయమై ఆయన వివరాలు వెల్లడిస్తూ అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం ఎన్జీవో కాలనీకి చెందిన గువ్వల సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బు (33) అనే వ్యక్తి కార్పెంటర్ మరియు డ్రైవర్ గా జీవించే వాడని, ప్రొద్దుటూరుకు నాగులకట్ట వీధికి చెందిన కూరాకు వినయ్ తో మృతుడు ఐదు రోజుల క్రితం కలిసి మద్యం సేవించే సమయంలో జరిగిన గొడవలో మృతుడు నిందితుడిని కొట్టిన విషయంపై పగ పెంచుకుని 13వ తేదీ సుబ్బును వినయ్ కత్తితో గొంతు భాగంలో పొడిచి హత్య చేసినట్లు మృతుని భార్య అయిన గువ్వల రమా అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తుండగా ఆదివారం జమ్మలమడుగు రోడ్డు, బొల్లవరం బస్ షెల్టర్ వద్ద వన్ టౌన్ సిఐ కొండా రెడ్డి, త్రీ టౌన్ ఎస్సై సంజీవ రెడ్డి సిబ్బందితో కలిసి అరెస్ట్ చేశారని వివరించారు. అరెస్టు సమ యంలో అతని వద్ద నుండి మృతుడు అయిన గువ్వల సుబ్రహ్మణ్యంను చంపడానికి ఉపయోగించిన కత్తిని స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో త్రీటౌన్‌పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరమేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి



– వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆకాంక్ష

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** సృష్టి లయ కారకుడు,గరళాన్ని కంఠంలో దాచుకున్న నీల కంఠుడి ఆశీస్సులు అందరిపై వుండాలని మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆకాంక్షించారు.మడికయ్యల శివాలయం యోగ భోగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ఆలయ పండితులు వేద ఆశీర్వచనాలు,తీర్థప్రసాదాలు అందజేశా రు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ లోకకళ్యాణార్థం జరిగిన శివపార్వతుల కళ్యాణోత్సవం జరిగిన మహోన్నతమైన రోజు మహా శివరాత్రి అన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,పెద్దాయనపెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటుసభ్యులుపివి.మిథున్ రెడ్డికి, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలకు, మదనపల్లె నియోజకవర్గ ప్రజలందరికీ మహా శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. లింగోద్భవ జరిగిన మహాశివరాత్రి రోజున ఉపవాసం,రాత్రి జాగరణ ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారన్నారు.మదనపల్లె పట్టణంలోని అతి ప్రాచీన, పురాతన దేవాలయమైన శ్రీయోగ భోగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి దర్శించుకోవడం సంతోషంగావుందన్నారు.ఆపరమేశ్వరుడి కృపాక టాక్షలతోరాష్ట్రంసుభిక్షంగాఉండాలని,మదనపల్లె నియోజకవర్గ ప్రజలంతాఆనందంగా,సంతోషంగా జీవించాలని,మతసామరస్యానికిప్రతీకగానిలవా లన్నారు.పంటలుబాగాపండి రైతులుసుభిక్షంగా ఉండాలని పరమశివుడిని కోరుకోవడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలోవీఎస్‌రెడ్డి,శీలం రమేష్ ,వైస్ ఎంపిపిడిష్‌రమణ,కౌన్సిలర్‌ఈశ్వర్‌నాయక్, చిప్పిలి మల్లికార్జునరెడ్డి, నాగార్జుననాయుడు, నాగి రెడ్డి, నరసింహారెడ్డి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# అన్ని వర్గాలను మోసం చేసిన కూటమి బడ్జెట్



**పులివెందుల మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అన్ని వర్గాలకు అన్ని ప్రాంతాలకు అన్ని కులాలకు అన్ని మతాలకు సమన్యాయం చేస్తామని ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఎంతో ఆర్భాటంగా చెప్పిన కూటమి సర్కారు ఎల్లో మీడియా ఇప్పుడు అన్ని వర్గాలను మోసం చేస్తూ నారా వారి కూటమి బడ్జెట్ ప్రవేశపెట్టిందని రాష్ట్ర నూర్ భాషా సంఘం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఓతూర్ రసూల్ అన్నారు. ఆదివారం నూరు భాష సంఘ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు ఎంతో హడావుడి చేసి ఆచరణలో సాధ్యం చేయలేదన్నారు.. ముఖ్యంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతన్నల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అనేక పథకాలను చివరి వరకు అందించడం జరిగిందన్నారు ఎన్నికల ముందు నారా చంద్రబాబునాయుడు ఎస్సీ ఎస్టీ బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని అబద్ధం హామీ ఇచ్చారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. బడ్జెట్లో వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని గాని సీమ అభివృద్ధి కానీ ఎలాంటి బడ్జెట్ కేటాయించలేదన్నారు గత ప్రభుత్వంలో రైతులకు చేయూత ఇవ్వాలని సంకల్పంతో ఉచిత పంటల బీమా పథకానికిప్రవేశపెట్టిఐదుసంవత్సరాలు దిగి ్వజయంగా అమలు చేసిన ఘన చరిత్ర జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హాయంలో నవరత్నాలు పథకం ప్రవేశపెట్టి అన్ని పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో సూపర్ సిక్స్ హామీలకు నిధులు ఎక్కడా అని వారు ప్రశ్నించారు ఆడబిడ్డ నిధి నిరుద్యోగ భృతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు 50 సంవత్స రాలకే పింఛన్ ఇస్తామని చెప్పి అమలు చేయ కుండా కల్లబొల్లి మాటలతోకాలంగడిపేస్తున్నారు. రైతులకు ఎరువులు కానీ క్రిమిసంహారక మందులు ధరలు ఎక్కువ పెరిగి రైతన్నను నడ్డి విరుస్తున్నారు ఒక గిట్టుబాటు ధర లేక రైతులు అప్పులు పాలు అవుతుంటే కుటుంబ ప్రభుత్వం పట్టించుకున్న పాపానలేదన్నారు..తిరుపతిలడ్డూలు విష యంలో జంతువులకుకలిసిందిఅనికోట్లాదిమంది హిందువుల ఇప్పటినుంచైనా ప్రజల మన మా ప్రాణదాన రక్షణకు కట్టుబడి ఉండాలని చెప్పిన విధంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి చరిత్రలో నిలబడాలనిలేకుంటేభవిష్యత్తులోకూటమి ప్రభుత్వానికిప్రజలుగట్టిబుద్ధిచెబుతారన్నారు కార్యక్రమంలోవైఎస్సార్సీపీ నాయకులు కుమార్ రాజశేఖర్ రెడ్డి కార్తీక్ ఈశ్వరయ్య గంగిరెడ్డి పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రెండు రాష్ట్రాలలోని తెలుగు ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వైయస్ అవినాష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పరమ శివుడి లింగోద్భవానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండగ..పరమభక్తికి నిదర్శనమని , మహా శివరాత్రి సందర్భంగా భక్తులు ఆచరించే ఉపవాసం , జాగరణ నిష్టా గరిష్టతను చాటుతాయనివైయస్ జగన్ అన్నారు.ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లన్న స్వామివారి ఆలయం కొలువై ఉన్న పవిత్ర ప్రదేశం మన రాష్ట్రమని అభివర్ణించారు.మహా శివరాత్రి పర్వదినాన ఉపవాసం, జాగరణ చేసే భక్తులు.. భక్తి శ్రద్ధలతో శివార్చన, పండగ జరుపుకోవాలని ఆకాంక్షించిన శ్రీ వైయస్ జగన్, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరిపై ఆ పరమశివుడి అనుగ్రహం ఉండాలని కోరుకున్నారు.

## మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముక్తియార్, సురేష్ నాయుడు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక భగత్ సింగ్ కాలనీలోని ఈద్గా ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర షేక్ డెవలప్‌మెంట్ చైర్మన్ వి.ఎస్. ముక్తియార్ ఆహ్వానం మేరకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సురేష్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్‌నాయుడుమాట్లాడుతూ మస్జిద్ నిర్మాణంలో సహకరించిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ,సమాజంలో ఐక్యత,సౌహార్దంఆధ్యాత్మిక విలువలుమరింత బలపడాలని ఆకాంక్షించారు.కార్యక్రమంభక్తిశ్రద్ధలమధ్యఘనంగా నిర్వహించారు.



## భద్రకాళి ఆలయంలో చండీ హోమం

– శివనామ స్మరణ అన్యత శుభకరణ

– అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేసిన ప్రొద్దుటూరు వాస్తవ్యులు

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పురస్కరించుకొని చిట్వేలి మండలంలోని పాత చిట్వేలి కోటలో వెలసిన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి హోమం నవగ్రహ హోమం, చండీ హోమం, శాంతి హోమం, భద్రకాళి హోమం, అత్యంత భక్తి శ్రద్ధలతో వేద పండితుల నడుమ జరిగింది. భద్రకాళీ వీరభద్ర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. హోమం నిర్వహించే సమయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామిని స్మరించారు. హోమం అనంతరం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళ హారతి భక్తులకు అందజేసి తీర్థప్రసాదాల వినియోగాన్ని నిర్వహించారు.





# కమనీయం, కడు రమనీయం, కళ్యాణ వైభోగమే..



- శివనామస్మరణతో మహాశివరాత్రి మహోత్సవం
- మల్లన్నకు మనసా వాచా ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పణ
- పొలతల క్షేత్రంలో పుత్తా కుటుంబం

**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ :** జిల్లాలోని శైవ క్షేత్రాలలో ప్రముఖంగా పేరెన్నిక గన్న పొ లతల క్షేత్రంలో శనివారం నాడు ఉదయం మహా శివరాత్రిసందర్భంగా కమలాపురం శాసనసభ్యులు యువనేత కృష్ణ చైతన్య రెడ్డి ఆయన తల్లిదండ్రులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సరళమ్మ లతో కలిసి ఆ మల్లన్నకు ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న"" ముఖ్య అతిథులకు"" ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ కార్య నిర్వహణ అధికారి, ఆలయ చైర్మన్ సిరిగి రెడ్డి రాజారెడ్డి లు భాజా భజంత్రీలతో ఎదురెళ్లి సాదర సత్కారాలతో ఆహ్వానించడం విశేషం...ఆ శివ పార్వతుల కళ్యాణం తిలకించటానికి వచ్చిన అశేష జన సందోహాన్ని ఉద్దేశించి శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, ఈ మహాశివరాత్రి గురించి స్కాంద పురాణం, లింగ పురాణం , పద్మ పురాణా లతో సహా అనేక పురాణాలలో ప్రస్తావించ̆బడిందని, శైవగ్రంథాలుఈ పండుగను వివిధ రకాలుగా వర్ణించాయని వీటిలో ఉపవాసం, శివలింగానికి పూజలు చేయడం వంటివి ఉన్నాయని వివిధ



పురాణాలలోశివరాత్రియొక్కవిశిష్టతను వివరిస్తా యని శైవ సాంప్రదాయంలో ఒక పురాణం ప్రకారం సృష్టి, స్థితి, లయ కారకుడైన శివుడు శివతాండవం చేసే విశిష్టమైన రాత్రి ఈ రోజు అని అలాంటి రోజున మనమందరం ఇక్కడకు చేరుకొని శివపార్వతుల కళ్యాణం లో పాల్గొనటం మనందరిఅదృష్టంగా భావిస్తున్నామని పేర్కొంటూ, నలుమూలల నుండివచ్చినభక్తులుఆ లయకారుడిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకొని జాగ్రత్తగా వారి వారి గమ్యస్థానానికి చేరుకోవాలని కోరారు...

# రాష్ట్ర దశాదిశా మార్చేలా బడ్జెట్ కేటాయింపులు

రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్‌న్యూస్;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దశాదిశా మార్చేలా బడ్జెట్ కేటాయింపులు జరిగా యనిరాజంపేటటిడిపిఇంచార్జ్ చమర్తి జగన్మో హన్రాజు తెలియజేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూరాష్ట్రంలోని అన్ని వర్గాలను సంతృప్తి పరిచేలా కేటాయింపులు జరిగాయని,సంక్షేమానికి అభివృద్ధికి సమపాలల్లో న్యాయం చేసేలా బడ్జెట్ కేటాయించారన్నారు.ప్రతి ఏడాది రాష్ట్ర భవిష్యత్తు కోసమే అనేలా బడ్జెట్ కేటాయింపులు చేయడం హర్షనీయం అని,వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీ కేటాయింపులు రైతులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాలకు,అన్ని మతాలకు, అన్ని ప్రాంతాలకు మేలుజరిగేలా వ్యవహరించడం కూటమి ప్రభుత్వం కే సాధ్యం అని,పేదల కోసమే ఈ బడ్జెట్ పని చేస్తుందనీ,అవసరాలకుఅనుగుణంగా ప్రతి ఏడాది భవిష్యత్తును బంగారమయం చేసేలా చర్యలు ఉంటాయని,మంచి ప్రభుత్వం మంచి చేసేందుకే మంచి బడ్జెట్ ప్రవేశపెట్టిందని ,కేటా యింపులతో అందరిమనసులను గెలుచుకోవడమే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధిచేయడమేలక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలోని రైతులు కార్మికులు,కర్షకులు,పరిశ్రమ లు,వ్యాపారులు ప్రతి ఒక్కరురాష్ట్రంలోస్వేచ్ఛగాముందుకు వెళ్లేలా బడ్జెట్ ప్రవేశపెట్టారనీ,ఈఏడాదిబడ్జెట్‌తో ఆంధ్ర ప్రదేశ్ వచ్చేఏడాదికి మరోమెట్టుఎక్కడంఖాయం అన్నారు.

# కోతకు సిద్ధమైన అరటి పంట అగ్నికి ఆహూతి రైతుల కన్నీటి గాథ



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని లోపట్నూతల గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదం రైతులకు తీవ్ర ఆర్థిక నష్టాన్ని మిగిల్చింది. గ్రామ శివారులో ఉన్న అరటి తోటలో గుట్టలకు ఒక్కసారిగా మంటలు అంటుకుని వేగంగా వ్యాపించడంతో కొద్ది సేపట్లోనే పెద్దఎత్తున నష్టం సంభవించింది.వివరాల్లోకి వెళితేడ పుట్లూరు శ్రీనివాస్ రెడ్డి (తండ్రి: బోయపు రెడ్డి)కు చెందిన సుమారు రెండున్నర ఎకరాల అరటి తోట పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ఇదే ఘటనలో మరో రైతు యాదగిరి మారన్నకు చెందిన అరటి తోట కూడా దగ్ధమైంది. కోతకు సిద్ధంగా ఉన్న అరటి గెలలు, చెట్లు, సాగునీటి కోసం ఏర్పాటు చేసిన పైపులు, లాటర్లు పూర్తిగా కాలిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు రూ.15 లక్షల మేర ఆర్థిక నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. కోతకు సిద్ధంగా ఉన్న పంట నాశనం కావడంతోరైతులుతీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఘటన సమాచారం అందుకున్న గ్రామస్థులు సంఘటనాస్థలానికిచేరుకునిమంటలను అదుపు లోకి తెచ్చేందుకు ప్రయత్నిం చారు.ఈ అగ్ని ప్రమాదంతో ఒక్కసారిగా ఆర్థికంగా కుంగిపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, నష పరిహారంప్రకటించాలనిగ్రామస్తులు కోరుతు న్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి నష్టం అంచనా వేసి రైతులకు తగినసాయం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఉర్దూ గ్రంథాలయాలకు మహర్దశ తీసుకురావాలి

– లైబ్రరీలను ఉర్దూ ఉన్నత పాఠశాలలలో కలపాలి – ముస్లిం ఐక్యవేదిక నాయకుల డిమాండ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఉర్దూ గ్రంథాలయా లకు మహర్ధశను తీసుకురావాలని,లైబ్రరీలను ఉర్దూ ఉన్నత పాఠశాలలలో కలపాలని ముస్లిం ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.ఆది వారం అన్నమయ్య,వైఎస్ఆర్ కడప జిల్లాల ముస్లిం ఐక్యవేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే బాషా ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ముస్లిం ఐక్యవేదిక పీలేరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సమీరుద్దీన్ హాజరుకాగా జిల్లా సలహాదారు ఖాదర్ బాషా,పట్టణ ప్రధాన కార్యదర్శి బావాజీ,నియోజకవర్గంలో ప్రధాన కార్యదర్శి పఠాన్ ముబారక్ ఖాన్,ముజీబ్ హుస్సేన్ విచ్చే శారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కే బాషా, సమీరుద్దీన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉర్దూ లైబ్రరీలు కేవలం అలంకారప్రాయంగా మారాయన్నారు.లైబ్రరీలు అభివృద్ధి చెందాలంటే వాటిని ఉర్దూ ఉన్నత పాఠశాలలోకి మార్చాల న్నారు.పాఠశాల ఖాళీ సమయాల్లో విద్యార్థులు ,ఉపాధ్యాయులు వాటిని సద్వినియోగం చేసుకోవ చ్చునన్నారు.అదేవిధంగా ఉర్దూ నిరుద్యోగ అభ్యర్థు లకు ఉపయోగపడే విధంగా అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంచాలని సూచించారు.ఇక ఏపీ బడ్జెట్ – 2026 నందు ఉర్దూ అకాడమీ,ఉర్దూ సెమినార్,ఉర్దూ కవిసమ్మేళనం,స్కాలర్షిప్స్ వంటి అంశాలకు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.భారతదేశ సంస్కృతి,సాంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన ఉర్దూభాషను మరింత ప్రాచుర్యం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని వారు వెల్లడించారు.ఉర్దూను సెకండ్ లాంగ్వేజీ ప్రకటించడం హర్షణీయ మని,ఉర్దూ భాష అభివృద్ధికి ఇది శుభసూచక మన్నారు.ఉర్దూభాష అభివృద్ధికి ముస్లిం ఐక్యవేదిక కట్టుబడి ఉందని వారు స్పష్టం చేశారు.


# శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా మహా శివరాత్రి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక అగస్త్యేశ్వర ఆలయంలో ఆదివారం మహాశివరాత్రి ఉత్సవాలను ఆలయ కార్య నిర్వహణాధికారి కే.వి.రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా తెల్లవారు జామున 3 గంటలకు స్వామివారి సుప్రభాత సేవ, స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి విశేష కుంకుమార్చనలు, రుద్ర హోమం స్వామి అమ్మవార్ల కళ్యాణం, అనంతరం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం భరతనాట్యం, స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం, కోలాటం, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, లింగోద్భవ సమయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** చిట్వేలినడిబొడ్డులోవెలసిన భువ నేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి అభిషేకం, అమ్మవారికి చెర్రీస్ పండ్లతో ప్రత్యేక అలంకారాన్ని నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. సాయంత్రం స్వామి వారి కళ్యాణం కనులు విందుగా నిర్వహించారు. రాత్రి 12 గంటల నుండి లింగోద్భవ సమయం అభిషేకాలు నిర్వహించారు. రాత్రి 12 నుండి తెల్లవారుజామున 5 గంటల వరకు భక్తులు శివాలయంలో స్వామివారి లింగోద్వ సమయాన్ని చూసి అభిషేకాన్ని నిర్వహించే అర్చకులు చేపట్టే కార్యక్రమాన్ని తిలకించి పునీతు లయ్యారు. విచ్చేసే భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఈశ్వరి దేవి మఠాధిపతి పుట్టినరోజు వేడుకలు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** ఈశ్వరీ దేవి మఠం పీఠాధిపతి వీర శివకుమార్ స్వామి పుట్టినరోజు వేడుకల్లో ప్రముఖులు పాల్గొన్నారు. సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన వేడుకల్లో మండల తెలుగుదేశం ఉపా ధ్యక్షుడు సుబ్బారెడ్డి సహకార సంఘం చైర్మన్ సాంబశివారెడ్డి శీలం నరసింహ గౌడ్ వైకాపా నాయకులు ఉమాపతి భాస్కర్ రెడ్డి తదితరులు కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీయోగభోగేశ్వర స్వామిని దర్శించుకున్న టిడిపి నాయకులు

– ఘనస్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మదనపల్లి నియోజకవర్గంలోని అతి ప్రాచీన,పురాతన దేవాలయమైన శ్రీయోగ భోగేశ్వర స్వామి ఆలయం (మడికయ్యల శివాలయం)లోని స్వామి వారిని టిడిపి నాయకులు దర్శించుకున్నారు.రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్,ఆర్టిసి 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో అఫ్ శీను)లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ అధ్యక్షుడు కొప్పల వెంకటరమణ ఆధ్వర్యంలో వీరికి ఘన స్వాగతం పలికి స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపరమేశ్వరుడికృపాకటాక్షలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,మదనపల్లి నియోజకవర్గ ప్రజలంతా ఆనందంగా,సంతోషంగాజీవించాలని, మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలన్నారు .సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్,ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారథ్యంలో మదనపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలోటిడిపి రాష్ట్రకార్యదర్శిరాటకొండ మధుబాబు, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి ఒంటికొండ వెంకటేష్, గండికోట గణేష్ బాబు,మడికయ్యల శివాలయం చైర్మన్కొప్పలవెంకటరమణ,ఆలయకమిటీ సభ్యులు కలిశం ప్రకాష్ నాయుడు, శివకుమార్, నాగరాజు, ఆలయ ఈవో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు

– స్వామివారి దర్శనానికి తరలివచ్చిన భక్తులు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** పట్టణంలోని సిటిఎం రోడ్డు నందు వెలసిన శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఆదివారం బ్రహ్మసూత్ర శివలింగానికి వేకువజాము నుంచే పంచామృతాభిషేకాలు,విశేష పూజలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ ధర్మకర్త ఎస్.డి.వి ప్రసాద్ భక్తుల సౌకర్యార్థం తగుఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది శివరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీ అని,అదే స్ఫూర్తితో ఈ ఏడాది సైతం శివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు.బ్రహ్మసూత్రశివలింగం ఆలయ ప్రత్యేకత అన్నారు.అదేవిధంగా నేడు అనగా (సోమవారం) ఉదయం నుంచే పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.కావున భక్తాదులు,పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# అట్టహాసంగా లుక్ అండ్ లైక్ వెడ్డింగ్ మాల్ ప్రారంభం

– ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా – విచ్చేసిన వివిధ పార్టీ నాయకులు,పురప్రముఖులు



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్** : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలో ప్రసిద్ధి గాంచిన లుక్ అండ్ లైక్ వెడ్డింగ్ మాల్ ప్రారంభోత్సవం ఆదివారం అట్టహాసంగా జరిగింది.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరు కాగా మాల్ నిర్వాహకులు ఖాదర్ కుట్టి ఆయనకు ఘనస్వాగతం పలికారు.ఎమ్మెల్యేతోపాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గంగారపు నవీన్ చౌదరి, జనసేన పార్టీ నాయకులు గంగారపు రాందాస్ చౌదరి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్,ఎస్.రెడ్డి షంషీర్,వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ షమీమ్ అస్లాం,మున్సిపల్ చైర్ పర్సన్ వరపన మనూజా రెడ్డి,వైస్ చైర్మన్ జింక వెంకటా చలపతి,రఫీక్ అహ్మద్,వినుతా భాయి,ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అతిథులందరినీ యజమాని ఖాదర్ కుట్టి ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 59 సంవత్సరాలుగా మదనపల్లి నియోజకవర్గం ఇతర నియోజకవర్గాల ప్రజలకు సైతం నాణ్యమైన వస్త్రాలు అందిస్తూ లుక్ అండ్ లైక్ మాల్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందన్నారు.ప్రస్తుతం అధునాతన భవనంలో సరికొత్త హంగులతో రకరకాల దుస్తులతో నూతన శోభను సంతరించుకుందన్నారు. బెంగళూరు, హైదరాబాద్,చెన్నై నగరాలలోని అతిపెద్ద వస్త్ర దుకాణాలకు ధీటుగా లుక్ అండ్ లైక్ వెడ్డింగ్ మాల్ రూపొందిందని ప్రశంసించారు.అనంతరం యజమాని ఖాదర్ కుట్టి మాట్లాడుతూ నూతన భవనంలో సరికొత్త హంగులతో మా లుక్ అండ్ లైక్ వెడ్డింగ్ మాల్ ఏర్పాటు కావడం ఆనందంగా ఉందన్నారు.మాల్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రజలకు అనేక ఆఫర్లు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.బెంగళూరు సిల్క్ రూ.500లకు మూడు,బ్రాండెడ్ జీన్స్ రూ.2 వేలకు మూడు, వెడ్డింగ్ కలెక్షన్లు కంపెనీ ధరలతో 50 శాతం రాయితీ,రూ.5 వేలు అంతకంటే ఎక్కువ వస్త్రాలు కొనుగోలుపై 5 శాతం రాయితీ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా లక్కీ డ్రాలు కూడా పెట్టడం జరిగిందనిఒక సంవత్సరానికి సంబంధించి సుజికీ యాసెస్ బైక్,రంజాన్ ఉగాది డ్రాకు వాషింగ్ మెషిన్,ప్రతి వారం లక్కీ డ్రాలో ప్రీతి మిక్సిడ్ గ్రైండర్ విజేతలకు అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు.కావున గత 59 సంవత్సరాలుగా మమ్మల్ని ఆదరిస్తున్న కస్టమర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ముమ్మందు వారి అభిమానం ఇలాగే మాపై ఉండాలని కోరుకున్నారు.మా ఆహ్వానం మేరకు విచ్చేసిన అతిరథ మహారథులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.



# 2026 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్లో చేనేతలకు రంగాన్ని పై అన్యాయం



**గాలివీడు,మేజర్న్యూస్;** కేంద్ర ప్రభుత్వం కూటమి ప్రభుత్వనికి ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్, డిమాండ్ చేశారు. నిన్న జరిగిన అన్ని రంగాలకు సంబంధించిన బడ్జెట్ సమావేశాలు నిర్వహించడం జరిగింది.మా చేనేత కార్మికులు నేతన్నలకు చేనేత రంగాన్ని సంబంధించిన బడ్జెట్ అసలు ఏమి తెగించి చెప్పాడం లేదు.చేనేత రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యంతో వివక్షతతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నాయి. మొన్న ప్రకటించిన కేంద్ర బడ్జెట్లో కేంద్రం చేసిన అన్యా యాన్ని మరవకముందే రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే అన్యాయాన్ని కొనసాగించింది.వ్యవసాయం తర్వాత అత్యంత కీలకమైన చేనేత రంగం పై అనేకమందికి ఉపాధి కలిగించే ఈ వ్యవస్థను బడ్జెట్లో పట్టించుకోకపోవడం తీవ్ర అసహనానికి గురి చేసి చేసింది.అలాగే చేనేత రంగానికి కేవలం 600 కోట్లు కాదు, రాష్ట్ర బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించాలని వాస్తవిక ఆధారాలతో విన్నవించినప్పటికీ వాటిని ప్రభుత్వం పట్టించుకోలేదు.3, 32,204 కోట్ల రాష్ట్ర ఆర్థిక బడ్జెట్లో చేనేతలకు 115 కోట్లు మాత్రమే కేటాయించడం చేనేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా యూనిట్ మాల్కో కు 86 కోట్లు ప్రకటించడం జరిగింది.ఈ విధంగా ఫిబ్రవరి 22వ తారీకు మంగళగిరిలో జరగబోయే చేనేత గర్జనలో ప్రభుత్వ చర్యలను ఐక్య కార్యాచరణ కమిటీగా మేమందరం కలిసి చేనేత గర్జన వేదికగా ప్రతిఘటిస్తాం గత జాతీయ చేనేత దినోత్సవం నాడు ఎన్నికలలోఇచ్చినహామీలలోభాగంగా ముఖ్యమంత్రి గారు ప్రకటించిన 25,000/- వేల రూపాయల నేతన్న భరోసా పథకానికి కూడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆప్కో మరియు ప్రభుత్వం నుంచి చేనేత సహకార సంఘాలకు రావలసిన 203 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాలని కోరినా దాని గురించి ప్రస్తావించలేదు. త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద 17. 7 కోట్లు రావాల్సి ఉండగా కేవలం 5 కోట్లు కేటాయించడం దారుణమని తెలియజేశారు. కావున మాకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం గుర్తించి చేనేత రంగానికి కేటాయింపులు చేయాలని ఆంధ్రప్రదేశ్బిసి సంక్షేమ సంఘం చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్ వారు డిమాండ్ చేశారు.

# భక్తుల కోరికలు తీర్చే బోలా శంకరుడు ఒంటిమిట్ట శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి

ఆలయ ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య ఆధ్వర్యంలో



**ఒంటిమిట్ట ,మేజర్ న్యూస్;** మండల కేంద్రమైన ఒంటిమిట్టలోనే చెరువు కట్టపై వెలసిన శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహాశివ రాత్రి సందర్భంగా భక్తులు పోటెత్తారు. అధిక సంఖ్యలో మహిళలు శ్రీ శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామికి కాయా కర్పూరాల సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు భక్తుల కోరికలు తీర్చే శంకరుడు శ్రీ శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామికిభక్తి శ్రద్ధలతో తమ మొక్కుబడు లను చెల్లించుకున్నారుచెరువు కట్ట పై ఆహ్లాద కరమైన వాతావరణం లో శివరాత్రి మహోత్సవం పండుగ లాజరిగింది. అంతేకాకుండా శివరాత్రి సందర్భంగా గొప్ప అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు అన్నదాన కార్యక్రమంలో వేలదిగా భక్తులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



# ప్రజలందరిపై పరమశివుడి అనుగ్రహం ఉండాలి

తెలుగు ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి



**దువ్వూరు, మేజర్న్యూస్ :** మహాశివరాత్రి పర్వ దినం సందర్భంగా రెండు రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలకు, రెడ్డి బంధువులకు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం మహాశివరాత్రి పండుగ సందర్భంగా శివాలయంలో పూజలు నిర్వహించారు.'పరమశివుడి లింగో ద్భవానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండగ..పరమభక్తికి నిదర్శనం. మహాశివరాత్రి సంద ర్భంగా భక్తులు ఆచరించే ఉపవాసం, జాగరణ నిష్టాగరిష్టతను చాటుతాయి' అని జగన్ రెడ్డి అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన ఉపవాసం, జాగరణ చేసే భక్తులు భక్తి శ్రద్ధలతో శివార్చన, పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించిన జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరిపై ఆ పరమశివుడి అనుగ్రహం ఉండాలని పరమశివుని కోరారు

# మహిళా అధ్యాపకులను వేదిస్తున్న కరెస్పాండెంట్ పై చర్యలు తీసుకోవాలి

**కడప టౌన్ ,మేజర్న్యూస్ :** నగరంలోని పంద్రాకోటేశ్వరమ్మ జూనియర్ కాలేజ్ లో పనిచేస్తున్న తెలుగు ఆధ్యాపకురాలిని ఉన్నపళంగా ఎటువంటి కారణం చూపకుండా కమిషనర్ ఆఫీస్ వారికి సర్ఫస్ అని, వర్కులోడ్ లేదని భూటకపు మాటలు చెప్పి ఉద్దేశ్యం పూర్వకంగా పాల సముద్రం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ కి ఆన్ డ్యూటీ పేరు తో బదిలీ చేయించి పైశాచిక ఆనందాన్ని పొందడం సరైన విధానం కాదని, ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నా మని ఎస్సీ,ఎస్టీ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసి యేషన్ జోనల్ సెక్రటరీ కమలాపురం బాలరాజు తెలిపారు.తెలుగు సబ్జెక్టుకు సింగిల్ లెక్చరర్ ఉన్నపుడు ఎలా సర్ఫస్ అవుతుందో, తెలుగు సబ్జెక్ చదివే విద్యార్థుల సంఖ్య తగినంత ఉన్నప్పటికీ వర్క్ లోడ్ లేదని బయటకు పంపిం చడం దుర్మార్గమైన చర్య. గతనాలుగు సంవత్స రాలుగాసీనియర్అధ్యాపకులందరిని అన్నిరకాలుగా వేధింపులులకు గురి చేసి ప్రిన్సిపాల్ ను ప్రతిసంవత్సరం మారుస్తూ,రెండుసంవత్సరాలక్రితం మహిళా అధ్యాపకుల పైన అసభ్యకరంగా ప్రవర్తించినందుకు తగినశాస్తి జరిపించుకొనిన విషయం మనసులో ఉంచుకొని ఉద్దేశ్యపూర్వకంగా కమీషనర్ ఆఫీసులో ని సిబ్బంది తో లాలూచి పడి ఇద్దరి అధ్యాపకులను దూరప్రాంతాలకు బదిలీ చేయించడం జరిగింది. వారి కుటుంబ సమస్యల దృష్ట్యా కమీషనర్ వారికి రిక్వెస్ట్ చేసుకొని దగ్గర ప్రాంతానికి రావడానికి చేసుకొనే ప్రయత్నాన్ని కూడా కరెస్పాండంట్ అడ్డుకోవడం తన శాడిజం పరాకాష్టకు చేరిందనడానికి నిదర్శనం.తెలుగు సబ్జెక్ట్ కు పిల్లలు లేకపోతే మిగిలినగ్రూపులకు విద్యార్థులుఉంటారా? వీటిపైన ఇంటర్మీడి యట్ అధికారులుసమగ్రమైనవిచారణ జరపాలని, శాడిస్ట్ కరెస్పాండంట్ను తప్పించాలివారిస్థానంలోస్పెషల్ఆఫీసర్నియమించాలనిడిమాండ్ చేస్తున్నాము.

# మదనపల్లె అల్లనేరేడు పండ్లకు జీఐ ట్యాగ్ కోసం దరఖాస్తు





– మిట్స్ యూనివర్శిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి

**కురబలకోట ,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వారు మదనపల్లె జామున్ ఫ్రూట్ (అల్లనేరేడు పండ్ల)కు భౌగోళిక సూచిక(జీఐ)ట్యాగ్‌కోసంఅధికారికంగాదరఖాస్తు సమర్పించినట్లు వైస్–ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీలోని మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ మద్దతుతో ఈ దరఖాస్తు పూర్తి చేయబడిందని ఆయన వెల్లడించారు.మదనపల్లె అల్లనేరేడు పండ్లకు గాఢ ఊదా రంగు,సమతుల్యమైన తీపి–పులుపు రుచి,అధిక పోషక విలువలు,ఔషధ గుణాలు మరియు ఎక్కువకాలం నిల్వ ఉండే లక్షణాలు ప్రత్యేక గుర్తింపునిస్తాయని,ఇవి మదనపల్లె ప్రాంతంలోని ప్రత్యేక వ్యవసాయ – వాతావరణ పరిస్థితులతో ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు.అల్లనేరేడు పోషకాల గని అని,ఆరోగ్యకరమైన కొవ్వుల సమ్మేళనమన్నారు. ఆంథోసైనిన్లు, ఫ్లేవనాయిడ్లు, పాలీఫెనాల్స్ సహా యాంటీ ఆక్సిడెంట్లు మెండు.ఇంకా ప్రోటీన్, కాల్షియం, కార్బొహైడ్రేట్లు, ఐరన్, మెగ్నీషియం,ఫాస్పరస్,పొటాషియం,సోడియం,విటమిన్ సీ,థయామిన్, రైబో ఫ్లావిన్,నియాసిన్,విటమిన్ బీ6,విటమిన్ ఏ,పుష్కలంగా లభిస్తాయని,నేరేడు పండు మాత్రమే కాదు,ఆకులు,గింజల్ని ఔషధాలుగా వాడతారన్నారు.అల్ల నేరేడు బరువు తగ్గడానికి,రోగనిరోధక శక్తికి,జీర్ణక్రియకు చక్కటి ఔషధంలా పని చేస్తుం దని,ఈ పండ్లలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయన్నారు.పలు రకాల ఇన్ఫెక్షన్లు దరిచేరకుండాఅడ్డుకుంటాయని,అలాగేదంతాలు,చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయన్నారు.అంతే కాకుండా అల్లనేరేడులో పొటాషియం అధిక స్థాయిలో ఉంటుందని,ఇది గుండెఆరోగ్యాన్ని కాపాడుతుందని,అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారిస్తుం దన్నారు.కాలుష్యంగా కారణంగా దెబ్బతిన్న శ్వాస నాళాలు, ఊపిరి తిత్తులను శుభ్రపరుస్తుంది.వీటిలో ఉండే జింక్,విటమిన్ సీ ఆస్తమా లక్షణాలను తగ్గిస్తాయి.అల్ల నేరేడులో ఉండే సైనైడిన్ వంటి సమ్మేళనాలు కొలన్ కేన్సర్ను నిరోధించే శక్తినికలిగిఉంటాయన్నారు.చెన్నైలోని భౌగోళిక సూచికల రిజిస్ట్రీలోని ఐపిఆర్ కార్యాలయానికి జి ఐ దరఖాస్తును సమర్పించి నట్లు తెలిపారు.ఈ దరఖాస్తుద్వారా మదనపల్లె అల్లనేరేడు పండ్లను మదనపల్లె భౌగోళిక ప్రాంతానికి ప్రత్యేకంగా సంబంధించిన విలక్షణమైన వ్యవసాయ ఉత్పత్తిగా అధికారిక గుర్తింపు పొందేలా ప్రయత్నిస్తున్నామని చెప్పారు.జిఐ రక్షణ ద్వారా ఉత్పత్తి పేరు దుర్వినియోగాన్ని నిరోధించడం,నిజమైన సాగుదారులకు మెరుగైన ధరలు లభించేలా చేయడం మరియు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో మదనపల్లె అల్లనేరేడు పండ్ల విలువను పెంచడం సాధ్యమవుతుందని వివరించారు.ఈ రిజిస్ట్రేషన్‌కుసహకరించిన శ్రీభూదేవిజామున్(అల్లనేరేడు పండ్ల) సొసైటీ, మిట్స్–ఐపిఎఫ్‌సిమిట్స్ ఆర్‌అండ్‌డి సెల్‌సభ్యులకృషిని యూనివర్సిటీ వ్యవస్థాపక ఛాన్సలర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రో ఛాన్సులర్ ద్వారకనాథ్ అడ్వైజర్ (ఆర్ అండ్ డి) డాక్టర్ తులసిరామ్ నాయుడు, డీన్ – రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్–డాక్టర్ రవీంద్రనాథ్ చెరుకూరి,అసోసియేట్ డీన్ (ఆర్ అండ్ డి) డాక్టర్ పి.శివయ్య,అధ్యాపక సభ్యులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి 6090 కోట్ల భారీ బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేసిన సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 20262027 ఆర్థిక సంవత్సరానికి మైనార్టీల సంక్షేమానికి 6090 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించడంపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం హర్షం వ్యక్తం చేశారు. మైనార్టీల సంక్షేమానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం చరిత్రలోనే ఒక కీలకమైన అడుగుగా ఆమె అభివర్ణించారు.ఈ సందర్భంగా సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలతో పాటు అన్ని మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం నిజాయితీగా పని చేస్తోందని ఈ బడ్జెట్ స్పష్టంగా తెలియజేస్తోందని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే రూ.656 కోట్లు అదనంగా కేటాయించడం ద్వారా మైనార్టీలపై ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక శ్రద్ధ స్పష్టమవుతోందని పేర్కొన్నారు .ప్రత్యేకంగా ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి పథకాలు, ఆర్థిక భరోసా, విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని అన్నారు. హజ్ యాత్రకు ఆర్థిక సహాయం, ఉర్దూ అకాడమీకి నిధులు, ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాల నిర్మాణం, ఇమాములు, మౌజన్లకు గౌరవ వేతనాలు వంటి



అంశాలు ముస్లిం సమాజానికి ప్రత్యక్షంగా ఉపయోగపడతాయని తెలిపారు.అలాగే మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా వ్యవసాయం, విద్య, గృహ నిర్మాణం, ఎనర్జీ, పౌర సరఫరాలు, గ్రామీణాభివృద్ధి వంటి కీలక శాఖల ద్వారా మైనార్టీలకు మరింత లబ్ధి చేకూరేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొం దించడం సంతోషకరమని అన్నారు. దీని వల్ల గ్రామీణప్రాంతాల్లో నివసించే మైనార్టీ కుటుంబాలకు ఆర్థికంగా, సామాజికంగా మెరుగైన భవిష్యత్ ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ చేస్తున్న కృషిని సయ్యద్ మెహతాజ్ బేగం ప్రత్యేకంగా ప్రశంసించారు. మైనార్టీల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అలాగే ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ మైనార్టీలకు ఒక వరంలాంటిదని అభివర్ణించారు. మైనార్టీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ బడ్జెట్ కేవలం సంఖ్యల పరంగా కాదు, మైనార్టీ వర్గాల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకువచ్చే బడ్జెట్ అని సయ్యద్ మెహతాజ్ బేగం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ముస్లిం మైనార్టీలతో పాటు అన్ని మైనార్టీ వర్గాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత బడ్జెట్లు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.ఈ బడ్జెట్ ద్వారా మైనార్టీలకు విద్య, ఉపాధి, గృహం, ఆర్థిక భద్రత వంటి అంశాల్లో కొత్త ఆశలు కలుగుతున్నాయని, రాష్ట్ర అభివృద్ధిలో మైనార్టీలు కూడా సమాన భాగస్వాములుగా మారే దిశగా ఇది ఒక చారిత్రక అడుగు అని సయ్యద్ మెహతాజ్ బేగం వ్యాఖ్యానించారు.

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు





**చెన్నూరు మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వది నాన్ని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. వేకువజాము నుంచే భక్తులు శివాలయాలకు చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు.అభిషేక ప్రియుడైన బోలాశంకరుడికి ప్రత్యేకమైన పూజలు,అభిషేకాలు చేశారు.చెన్నూరు మల్లేశ్వర స్వామి,శివాలపల్లి కాశీ విశ్వేశ్వరస్వామి, బలసింగాయాపల్లి గ్రామం పరిధిలోని కొండపై వెలసిన సిద్ధలింగేశ్వర స్వామి, రామనపల్లిలోని మల్లికార్జున స్వామి శివాలయం, ఉప్పరపల్లిలోని నాగేశ్వర స్వామి ఆలయాలలో స్వామివారిదర్శనానికిఉదయాన్నేభక్తులు పోటెత్తారు. కాశీ విశ్వనాథ ఆలయంలో మహాశివరాత్రి పుర స్కరించుకుని ఆలయ ఛైర్మన్ లక్ష్మికర్ రెడ్డి ఆధ్వ ర్యంలో స్వామివారికి అర్చకులు కళ్యాణాన్ని నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శివపార్వతుల కళ్యాణాన్ని వీక్షించి దర్శిం చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మం డలంలోని శివాలపల్లి పరిధిలోని విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర ఆలయంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులుతరలివచ్చికళ్యాణమహోత్సవంలో పాల్గొ న్నారు.ఆలయాల వద్ద ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చలువ పందిర్లువేసిప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మండలంలోని శివాలయాల వద్ద ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



## శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు

మోట కట్ల శివాలయానికి పోటెత్తిన భక్తులు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆదివారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి ఉదయం ఉపవాసాలతో ఆలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు మోట కట్ల సంబేపల్లి శివాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడే శివపార్వతుల కళ్యాణం వేద మంచాల నడుమ డప్పు వాయిదాలతో కళ్యాణం జరిగింది ఈ కళ్యాణం లో వందలాదిమందిజంటలుపాల్గొనిస్వామివారి కళ్యాణాన్ని తొలగించారు ఆలయాల వద్ద ఆలయ నిర్వహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారుగంటలతరబడి క్యూలైన్‌లోనిలబడిస్వామివారిని దర్శించుకున్నారు.



## భాకరాపేటలో రామాలయం యూత్ ఉచిత మజ్జిగ పంపిణీ



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచా యతీ భాకరాపేట గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా భాకరాపేట రామా లయం యూత్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి కి వెళ్లే భక్తులకు ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేసి శివ దర్శనానికి వెళ్లే భక్తులకు మజ్జిగ అందజేయడం జరిగిందని ఇలా మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేసి మజ్జిగ అందజేయడం చాలా సంతోషంగా ఉందని రామా యణ యూత్ తెలిపారు కార్యక్రమంలో రామాలయం యూత్, సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు కాడే శ్రీనివాసులు నాయుడు, వెంకటరమణ నాయుడు, తది తరులు గ్రామ ప్రజలు యూత్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శివ నామస్కరణతో మారుమోగిన ఆలయాలు

**ములకలచెరువు , మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలో ఆది వారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుంచి భక్తులతో శివనా మస్మరణతోశివాలయాలుకిటకిటలాడాయి.శివునికి అభిషేకాలు, పూజలు వైభవంగా నిర్వహించారు.ములకలచెరువులోని శ్రీభక్త మార్కండేయ శివా లయంలోరామాపురంశివాలయం, కనుగొండ రాయస్వామి ఆల యంలో స్వామివారికి నవధాన్యాలతో ప్రత్యేకంగా కల్యాణోత్సవం నిర్వ హించారు. ఆలయంలో శివరాత్రిఉత్సవాలుసందర్భంగా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈసందర్భంగా శివలింగానికి పంచామృతా భిషేకం, మహా మం గళహారతికార్యక్రమంనిర్వహించారు.ఆలయపరిసరాలు భక్తు లతోకిక్కిరి శాయి.ఆలయానికివచ్చేభక్తులకుఅన్నదానకార్యక్రమం నిర్వహించారు.





## స్మశాన వాటిక అభివృద్ధి కి మంత్రి ఆర్థిక సహాయం

సంబేపల్లి మేజర్ న్యూస్ : సంబేపల్లి గ్రామం నామాలగుట్టకు చెందిన ప్రజల సౌకర్యార్థం కేటాయించిన స్మశాన వాటిక అభివృద్ధి కోసం రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రూ.50,000 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఆదివారంఆర్థిక సహాయం మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అందజేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా, స్మశాన వాటిక అభివృద్ధికి ఈ విరాళం ఎంతో ఉపయోగపడనుందని స్థానికులు తెలిపారు.ప్రజా అవసరాలు సంక్షేమం పట్ల మంత్రి నిబద్ధతకు ఇది నిదర్శనమని గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మంత్రి కి పూలమాలతో సన్మానం చేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ చైర్మన్ సుబ్బరాజు యాదవ్ టిడిపి నాయకులు హరి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన మల్లయ్య కొండ...



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :తంబళ్లపల్లె కు సమీపంలోని మల్లయ్య కొండలో మహాశివరాత్రికి స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమి చ్చాడు. ఉదయం నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కొండ కింద నుండి పైకి 37ఆర్టీసీ బస్ సర్వీసులు, మదనపల్లి, ములకలచెరువు, పెద్దమండెం, బి కొత్తకోట నుండి బస్ సర్వీసులు నడిచాయి. మలికి మధుసూదన్ రెడ్డి ఉచిత బస్సు సర్వీస్ లుఏర్పాటు చేశారు. కొండపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈవో మునిరాజా సారథంలో భక్తులకు క్యూలైన్లు, దర్శనం, ఆలయంలో అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వామి స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు వేలాదిగా తరలి రావడంతో మల్లయ్య కొండ కిటకిటలాడింది. మల్లయ్య కొండకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డి, టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబు, సీడ్ మల్లికార్జున నాయుడు, పలువురు రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు పొందారు.

## శివాలయాల్లో భక్తుల రద్దీ
## అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణం





లింగాల మేజర్ న్యూస్:-లింగాల మండల వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. మండలంలోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి. ముఖ్యంగా పార్నపల్లి,శ్రీ కోన మల్లేశ్వర స్వామి దేవాలయం, లింగాల,వనంబావి శివాలయం మరియు మురారి చింతల శివాలయంల్లో తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

మహాశివరాత్రి సందర్భంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలు, రుద్రపారాయణాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. శివపార్వతుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరగగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరై దైవ ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణాలు విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, భజనలు, హరినామ సంకీర్తనలు భక్తులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లాయి. అలాగే మురారింతల గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి మహిళలు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొని

వారిలో గెలుపొందిన వారికి గిఫ్ట్ లు అందజేశారు.

అలాగే అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడి వేలాది మంది భక్తులకు ప్రసాదం వడ్డించారు. స్వామివారిని గ్రామ వీధులలో ఊరేగింపుగా తీసుకువెళ్లి ఘనంగా గ్రహమోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు టెంకాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు.

మొత్తం మీద లింగాల మండలంలో మహాశివరాత్రి వేడుకలు శాంతియుతంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో విజయవంతంగా ముగిశాయి.

# సుగాలిమిట్టలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

### - హాజరైన ఏఐబిఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ చక్రి నాయక్
### - పెద్దఎత్తున పాల్గొన్న బంజారాలు,మహిళలు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు నియోజకవర్గం,సుగాలిమిట్ట వద్ద ఆదివారం బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా జరుపుకున్నా.ఇందులో గుర్రపు సింహాసనంపై కొలువుదీరిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రత్యేక ఆకర్షణ నిలిచారు.ఈ కార్యక్రమానికి వేలాది మంది స్వచ్ఛంధంగా తరలివచ్చి పుంగనూరు పట్టణ పురవీధుల్లో మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో,మేళ తాళాలతో ఉదయం నుండి ర్యాలీ నిర్వహించారు.మధ్యాహ్నం 12 గంటల నుండి సుగాలిమిట్ట సేవాఘడ్ నందు భోగ్ భండారో కార్యక్రమానికి భక్తి శ్రద్ధలతో వేలాది మంది హాజరయ్యారు.ఏఐబిఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ చక్రి నాయక్ సతీసమేతంగా హాజరై ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి,దేవాదాయ శాఖ ఎండోమెంట్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరుతో మాట్లాడడం జరిగిందన్నారు. వారం లోపల పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రమంతటా ఈ సేవాలాల్ జయంతి ఉత్సవాలు చేసుకుంటున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.

సుగాలిమిట్ట పుంగనూరు చుట్టు ప్రక్కల గ్రామాల బంజరా సోదర సర్పంచులు,ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, మెంబర్లు భోగ్ హారతి కార్యక్రమానికి హాజ రైన చక్రి నాయక్ కి సాదరంగా కలుసుకు న్నారు.స్టేట్ ఉపాధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ దొరస్వామి నాయక్ జయంతి ఉత్చవ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

ముఖ్యంగా సేవా ఘడ్ ఆహ్వాన కమిటీ , అన్నమయ్య జిల్లా ఏఐబిఎస్ఎస్ అధ్యక్షులు బి.నాగు నాయక్ జనరల్ సెక్రెటరీ బి.శంకర్ నాయక్, ఉపాధ్యక్షులు బాణావత్ కుమార్ నాయక్,మదనపల్లి టౌన్ ప్రెసిడెంట్ చిన్ని నాయక్ పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో గ్రంథాలయాలకు నిధులు ప్రభుత్వం కేటాయించాలి

### - రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగుల సంఘం డిమాండ్

ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరం కు సంబందించిన బడ్జెట్ పుస్తకంలో శాఖల వారీగా కేటాయించిన నిధులలో జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగులకు సంబందించిన జీతాల కొరకు కేటాయించి బడ్జెట్ మొత్తం 36.30.48 (36.34 ) కోట్ల రూపాయల మాత్రమే కేటాయించడం జరిగిందని దీన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాంబాబు, నాదెండ్ల బాబ్జి పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలనుండి రిటైర్డ్ అయినా ఉద్యోగులకు చెల్లించవలసిన బెనిఫిట్స్ సుమారుగా 20 కోట్ల రూపాయలు కాగా ప్రతి నెల కు ఉద్యోగుల జీతాలు మరియు పెన్షన్లు సుమారుగా 10 కోట్లరూపాయాలు అవసరం కాగా సుమారుగా సంత్సరంనకు 120 కోట్ల రూపాయాలు అవుతుందని మరియు ఈ జులై మాసం కు మరో 25 మంది రెగ్యులర్ ఉద్యోగులు పదవీవిరమణ చేస్తున్నారని వీరికి చెల్లించవలసిన బెనిఫిట్స్ మరో 15 కోట్ల రూపాయాలు అదనపు భారంగా మారె అవకాశం ఉందన్నారు. అనగా మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరానికి సుమారుగా సుమారుగా 150 కోట్ల రూపాయలు అవసరం కాగా ప్రభుత్వం కేవలం 36.30 కోట్ల రూపాయాలు మాత్రమే ప్రతిపాదించడం తీవ్ర అన్యాయం అని ప్రభుత్వం దృష్టికి చేస్తున్నట్లు తెలిపారు. కొన్ని జిల్లాల్లో గత సంవత్సరం డిసెంబర్ నెల నుండి ఉద్యోగులకు జీతాలు, పెన్షన్స్ కు చెల్లించడం లేదని. ఫిబ్రవరి నెల నుండి సుమారుగా 10 ఉమ్మడి జిల్లాల్లో ఉద్యోగులకు, పెన్షన్స్ దారులకు జీతాలు, పెన్షన్స్ లు చెల్లించడానికి తగిన నిధులు జిల్లా గ్రంథాలయంలో సంస్థలల్లో లేవన్నారు. దీనితో ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు పూర్తిగా ఆగిపోయే అవకాశం ఉందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



స్థానిక సంస్థలు చెల్లించవలసిన సెస్ బకాయిలు గత 4 సంవత్సరాలనుండి సుమారుగా 250 కోట్ల రూపాయలు పైగానే బకాయిలు చెల్లించ వలసి ఉందని. ప్రస్తుత ఆర్థిక సంవత్సరశీ కు సుమారుగా 100కోట్ల రూపాయలు చెల్లించవలసి ఉన్నా కూడా ఉద్యోగులు మునిసిపల్ అధికారుల దగ్గరకు వెళ్ళితే మ దగ్గర సరిపడ్డ నిధులు లేవనే సమాధానం వస్తుందని తెలిపారు.

ప్రభుత్వం చెల్లింపుల కొరకు చట్ట సవరణ చేయవలసిన అవసరం ఉందన్నారు. ఎప్పటికప్పుడు లైబ్రరీ సెస్ చెల్లించడానికి చట్ట సవరణ చేయాలి మరియు మునిసిపాలిటీలు వసూలు చెసిన లైబ్రరీ సెస్ మొత్తం 3 నెలలు లోపల జిల్లా గ్రంథాలయ సంస్థల నిధులకు చెల్లించకపోతే మునీ?సిపాలిటీలు వసూలు చేసిన లైబ్రరీ సెస్ మొత్తం నుండి15 % సర్వీస్ టాక్స్ మొత్తం కోల్పోయే విధంగా చట్ట సవరణ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.ఉద్యోగంలో సుమారుగా 30 సంవత్సరాల నుండి వివిధ హోదాలలో పనిచేసి జీవితశీ చివరి దశలో పదవివిరమణ చేసిన ఉద్యోగులు ప్రశాంతంగా తమ జీవనం గడపవలసి ఉన్న కాలంలో తమకు రావలసిన బెనిఫిట్స్ కోసం ఎదురు చూపులు చూస్తూ తాము బ్రతికి ఉన్న రోజుల్లో వస్తుందా? రాదా? అనే తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు 010 పద్దు ద్వారా చెల్లించాలని లేదా సరిపడే పూర్తి గ్రాంట్ ను విడుదల చేయాలిని డిమాండ్ చేశారు. ఈ విషయమై జేఏసీ సంఘాలన్నీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేయాలని వారు కోరారు.

# మధురమలై మల్లేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు

**- స్వామివారికి విశేష పూజలు,భక్తులకు అన్నదానం**

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,పుంగనూరు నియోజకవర్గం,సోమల మండలం,ఇరికిపెంట పంచాయతీ మధురిమలై కొండపై వెలసిన శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఇందులో భాగంగా స్వామివారికి విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు.అదేవిధంగా భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం,త్రాగునీటి సౌకర్యం కల్పించారు.ఈ వేడుకలకు సోమల ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస నాయుడు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.అదేవిధంగా కొండకింద ఉన్న ఆర్చి,గుడి నిర్మాణ పనులు పోలూరు చలపతి ఆయన సోదరులు శ్రీనివాసులు,సుధాకర్,సుబ్రమణ్యం పర్యవేక్షణలో జరుగుతున్నాయి. భక్తులకు స్వామివారి దర్శనభాగ్యం కల్పించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.





## పిటియంలో వైభవంగా మహాశివరాత్రి ప్రత్యేక పూజలు

పెద్దతిప్ప సముద్రం,మేజర్ న్యూస్. మండల కేంద్రం పిటియంలో వెలసిన ప్రసన్న పార్వతి సమేత వీరూ పాక్షేశ్వర స్వామి ఆలయంలో శివాలయం నిర్వాకులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో వైభవంగా మహాశివరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శివాలయం ఆవరణంలో రెండు రోజులు ముందుగానే మహాశివరాత్రి శుభాకాంక్షలు అంటూ అందమైన ముగ్గులు వేసి వివిధ విద్యుత్ దీపాలతో శివాలయానికి పూర్తిగా సుందరంగా ముస్తాబు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం ఉదయం నుంచి దేవదేవునికి భారీగా అభిషేకాలు తోపాటు ఏకవార రుద్రాభిషేకం. రుద్ర హోమం. పూర్ణోహుతి. సాయంత్రం 6 గంటలకు మొదట యామ పూజ. రాత్రి 9 గంటలకు 2వ యామ పూజ. రాత్రి 12 గంటలకు లింగోదర్పణం. 3వ యామ పూజ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు అనంతరం ఆలయానికి అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను శివాలయం సేవకులు సనగరం పట్టాభి రామయ్య ఏర్పాటు చేశారు.

# అత్యంత వైభవంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి మహోత్సవం

## – హాజరైన తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ 287వ జయంతిని ఘనంగా జరుపుకున్నా.రాష్ట టిడిపి ఎస్టీ సెల్ కార్యదర్శి మరియు ఏవీఎస్,ఏపీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బుక్కే మనోహర్ నాయక్,టిడిపి రాజంపేట పార్లమెంట్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ మరియు అవికే నాయక్ తండా గ్రామ సర్పంచ్ బుక్కే నటరాజ్ నాయక్,బంజారాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జి.శంకర్ యాదవ్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ లాంటి మహనీయుణ్ని నిత్యం తలచుకుని సమాజ హితం



కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని జి.శంకర్ యాదవ్ పిలుపునిచ్చారు.

బంజారాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, అందుకే ఆయన బంజారాల ఆరాధ్య దైవమయ్యారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి టిడిపి 6 మండలాల అధ్యక్షులు,క్లస్టర్,యూనిట్ ఇన్చార్జులు మరియు నియోజవర్గం నాయకులు, గిరిజన నేతలు, గిరిజన బంజారా సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.